


# విశ్వంవాయిస్

అవినీతిపై- అక్షరసమరం...

తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY




SIMULTANEOUSLY PUBLISHED FROM EAST GODAVARI DISTRICT, CERCULATED AT IN WEST GODAVARI, VISAKHAPATNAM, SRIKAKULAM, VIJAYANAGARAM, VIJAYAWADA, HYDERABAD, BANGLORE, CHENNAI, DELHI, MUMBAI, TIRUPATHI, ANANTAPUR, GUNTUR, KADAPA, KHAMMAM, KARIMNAGAR, KURNOOL, NELLORE, NIZAMABAD, ONGOLE

సంపుటి : 8 సంచిక : 194 అమలాపురం ఎడిటర్ : కె. సునీల్‌కుమార్ ఆదివారం 25 మార్చి 2025 పేజీలు : 12 వెల : 2/-

## ఎంపీల జీతాలు పెరిగాయ్ !



**న్యూఢిల్లీ, విశ్వంవాయిస్ న్యూస్ :** బీజేపీ నాయకత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం మొత్తం పార్ల మెంట్ ఎంపీలకు ఒక శుభవార్తను వినిపించింది. దేశవ్యాప్తంగా ఉన్న ఎంపీలకు జీతాలను పెంచుతూ కేంద్రం కీలక నిర్ణయం తీసు కుంది. దీంతో ఒక్కసారిగా జీతాలు ఎంపీలకు పెరిగిపోయాయి. ఈ పెరిగిన దానితో ఒక్కో ఎంపీకీ నెలకు లక్షా 24 వేల దాకా జీతం లభిస్తుందని పార్లమెంట్ వర్గాలు వెల్లడించాయి. మాజీ ఎంపీలకు ఇచ్చే పెన్షన్ ని కూడా నెలకు పాతిక వేల నుంచి 31 వేలకు పెంచారు. గతంలో

మిగతా 2

## అమెరికాలో ఇక విద్యార్థులు చదువుకోలేరు



**వాషింగ్టన్ :** విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించాలని కలలు కనేవారికి అమెరికా ఒక ముఖ్య గమ్యస్థానం. అయితే, గత కొంత కాలంగా అమెరికా ప్రభుత్వం విద్యార్థి వీసాల జారీ విషయంలో కఠినంగా వ్యవహరిస్తోంది. తాజా గణాంకాల ప్రకారం గత ఆర్థిక సంవత్సరంలో ఏకంగా 41 శాతం దరఖాస్తులను తిరస్కరించడం గమనార్హం. ఇది దశాబ్దం క్రితంతో పోలిస్తే దాదాపు రెట్టింపు కావడం ఆందోళన కలిగిస్తోంది. అమెరికా విదేశాంగ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. 2023-24 ఆర్థిక సంవత్సరంలో ఎఫ్-1 వీసా కోసం మొత్తం 6.79 లక్షల దరఖాస్తులు వచ్చాయి. దురదృష్టవశాత్తు

మిగతా 2

## తమ్మినేని నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల ఉచ్చు



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** వ్యవహారంలో బిగ్ ట్విస్టు మాజీ స్పీకర్, మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాంపై ప్రభుత్వం ఉచ్చు బిగిస్తోంది. మాజీ స్పీకర్, మాజీ మంత్రి, వైసీపీ సీనియర్ నేత తమ్మినేని సీతారాంపై ప్రభుత్వం ఉచ్చు బిగిస్తోంది. డిగ్రీ చదవకుండానే నకిలీ సర్టిఫికెట్లు సృష్టించి ఆయన లా అడ్మిషన్ తీసుకున్నారని తమ్మినేని మేనల్లుడు, ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. ఇంటర్ మాత్రమే చదువుకున్న తమ్మినేని లాయర్ డిగ్రీ చదవడంపై ఆశ్చర్యం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే కూన రవికుమార్

మిగతా 2

### వైసీపీని టార్గెట్ చేయడమే

## పవన్ వ్యూహం !



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

2024 సాధారణ ఎన్నికల్లో జనసేనకు 21 సీట్లు దక్కాయి. అలాగే ఆరేడు శాతం ఓటు బ్యాంక్ సొంతం అయింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ వ్యూహాలలో పండిపోయారు అనే చెప్పాలి. ఆయన పదేళ్ళ రాజకీయ ప్రస్థానం చూస్తే అదే అర్థం అవుతుంది. ఆయన తాను అనుకున్న పదవులు అందుకోవడానికి ఏమి చేయాలో బాగా తెలుసు అని అంటారు. ఇక ఏపీలో రాజకీయంగా టీడీపీకి ధీటుగా నిలబడాలి అంటే ఏమి

మిగతా 2

## కూటమి పవర్ మూడేళ్ళే!

### వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్



**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :**

ఏపీలోనే కాదు దేశంలో ఏ రాష్ట్రం అయినా కేంద్రంలో అయినా ప్రజలు అయిదేళ్లకు ఒక మారు ఎన్నుకుంటారు. సార్వత్రిక ఎన్నికలు రావాలీ అంటే అయిదేళ్ళ గడువు ఉంటుంది. కానీ వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ మరో మూడేళ్ళలో వైసీపీ ప్రభుత్వం వస్తుందని చెబుతున్నారు. కడప జిల్లాలో అరటి రైతులు పంట నష్టంతో బాధపడుతున్న వేళ ఆయన వారిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన వ్యాఖ్యలే చర్చనీయాంశం అవుతున్నాయి. రైతులను వైసీపీ ప్రభుత్వం ఆదుకున్నట్లుగా

మిగతా 2



చంద్రబాబు నాయుడు ప్రభుత్వ పేదరిక నిర్మూలన లక్ష్యంతో పీ4 కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉగాది రోజున ప్రారంభమైన ఈ కార్యక్రమం ద్వారా 20 లక్షల కుటుంబాలు లబ్ధి పొందనున్నాయి.

# పేదరికంపై పీ4 అస్త్రం

- పేదలకు, సంపన్నులకు వారధిగా కార్యక్రమం రూపకల్పన
- అట్టడుగునున్న వారికి చేయూత ఇచ్చే వేదిక
- ఎన్నారైలు సహా ఎవరైనా స్వచ్ఛందంగా పాల్గొనవచ్చు
- రాష్ట్రంలో పూర్తిగా పేదరిక నిర్మూలనే కార్యక్రమం లక్ష్యం
- దాతలకు 'మార్గదర్శి'గా, లబ్ధిదారులకు 'బంగారు కుటుంబం'గా నామకరణం
- మొదటి విడతలో 20 లక్షల కుటుంబాలకు లబ్ధి
- సమీక్షలో సీఎం.. ఉగాదికి అమరావతిలో ప్రారంభం

**అమరావతి, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్రంలో పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించేందుకు వినూత్నంగా పీ4 కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెప్పారు. పేదలకు సంపన్నులు సహాయం చేసేందుకు, తద్వారా పేదరికం లేని సమాజం నిర్మించేందుకు వీలుగా ఆ కార్యక్రమం కింద ఓ వేదికను ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువస్తోందని

### కలెక్టరేట్ వద్ద

## విద్యుత్ మీటర్ రీడర్ల ఆందోళన

### కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ కు వినతిపత్రం ఇచ్చిన యూనియన్ నాయకులు



**అమలాపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** విద్యుత్ సంస్థను నమ్ముకుని 23 సంవత్సరాల నుండి విద్యుత్ మీటర్ రీడింగ్లు తీస్తూ తమ కుటుంబాలను పోషించుకుంటున్న వేలాది మంది కుటుంబాల పొట్ట కొడుతున్నారని

మిగతా 2

## అతివేగం ప్రమాదకరం

### రాయవరం - కొమరిపాలెం రోడ్లో జిగ్ జాగ్ స్టాపర్స్ ఏర్పాటు : ఎస్సై డి సురేష్ బాబు




**రాయవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాయవరం నుండి కొమరి పాలెం వెళ్ళు రోడ్డు మలుపులో గత కొన్ని నెలలుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా మలుపు వద్ద నెమ్మదిగా

మిగతా 2

### వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా

## ముద్రగడ రమేష్

### అభినందనలు తెలిపిన జనసేన నాయకులు



**కాకినాడ రూరల్, విశ్వంవాయిస్ న్యూస్.**

కరప వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా మండల కేంద్రం కరప గ్రామానికి చెందిన జనసేన పార్టీ యువ నాయకులు ముద్రగడ రమేష్ ఎన్నికయ్యారు. గుడారిగుంట లోని కాకినాడ రూరల్ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ నివాసం వద్ద కరప మండల నాయకుల సమక్షంలో ఏఎంసీ చైర్మన్ పదవికి ముద్రగడ రమేష్, సిరిపురం గ్రామానికి చెందిన నున్న గణేష్ నాయుడు పోటీ పడగా ఎమ్మెల్యే నానాజీ డ్రా తీసి చైర్మన్ ను నిర్ణయించారు. జనసేన పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీ బలోపేతానికి విశేషంగా కృషి చేయడం. సభ్యత్వాలు నమోదులో తనదైన ప్రతిభను కనబర చడం. నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు చేదోడువా దోడుగా ఉంటూ అందరినీ కలుపుకొని పోయే మనస్తత్వం కలిగిన ముద్రగడ రమేష్ కే చైర్మన్ పదవి దక్కిందని పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. కాగా మార్కెట్ కమిటీ ఏర్పడినప్పటి నుంచి మండలంలోని వివిధ గ్రామాల వారే చైర్మన్లుగా పనిచేశారు. తొలిసారిగా మండల కేంద్రం కరప గ్రామానికి చైర్మన్ పదవి దక్కింది. జనసేన పార్టీ నాయకుడిగానే కాక అందరినీ కలుపుకొనిపోయే మనస్తత్వం కలిగిన ముద్రగడ రమేష్ నియామకం పట్ల పార్టీ నాయకులేగాక వివిధ పార్టీల నాయకులు, వివిధ వర్గాల ప్రముఖులు, కరప గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

## ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలు

### ఐదేళ్ళ వైసీపీ పాలనలో ఆసుపత్రి సర్వనాశనం.. సిబ్బంది పని చేయడం మరిచారు

### వైసీపీ స్థానిక ప్రజా ప్రతినిధులు చేసిన నష్టాన్ని సరిదిద్దేందుకు 8 నెలలు పట్టింది

### సిబ్బంది కొరతను ఐఎంఎ సహకారంతో అధిగమిస్తున్నాం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ంప్రైవేటు ఆసుపత్రులకు దీటుగా రాజమండ్రి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు అందించేందుకు అన్ని విధాలా కృషి చేస్తున్నట్లు రాజమండ్రి సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. గోదావరి జిల్లాల్లో ఎంతో ప్రాముఖ్యత కలిగిన ఈ ఆసుపత్రిని పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేస్తున్నామని, భవిష్యత్తులో రోగులకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందేలా తీర్చిదిద్దుతామని చెప్పారు. సోమవారం ప్రభుత్వాసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఈ ఆసుపత్రిని అన్నివిధాలా సర్వనాశనం చేశారని, స్థానిక వైసీపీ ప్రజాప్రతినిధులు ఆసుపత్రిని పట్టించుకోకుండా ఆంబోతులకు పాలు పితికారా అని ప్రశ్నించారు. వైసీపీ పాలనలో సిబ్బంది నిర్లక్ష్యంగా

మిగతా 2

## ప్రజల నుంచి జిల్లా ఎస్పీ అర్జీలు స్వీకరణ

### నిర్దేశించిన సమయంలో చట్టపరిధిలో అర్జీలు పరిష్కరించాలి : జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్



**రాజమహేంద్రవరం, విశ్వంవాయిస్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం"(పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నిర్వహించి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుంచి వివిధ

మిగతా 2

### త్యాగం, ప్రేమ, సోదరభావానికి నిర్వచనం

## రంజాన్ మాసం ఔన్నత్యం



### మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి

**కాకినాడ, విశ్వంవాయిస్ న్యూస్ :** ముస్లిం సోదరుల ఐక్యతను చాటి చెప్పేవిధంగా భక్తి శ్రద్దలతో

మిగతా 2

# ఎడిటర్ వాయిస్

## రైతుపై కర్కశం

పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్‌పి) గ్యారంటీకి చట్టబద్ధత కల్పించాలని పంజాబ్ సరిహద్దు శంభు, ఖనౌరి ప్రాంతాల్లో సంవత్సరం నుంచి ఏకబిగిన ఆందోళన చేస్తున్న రైతు శిబిరాలను గురువారం పంజాబ్ పోలీసులు బలప్రయోగంతో తొలగించడం దారుణం. రైతుల పోరాటాన్ని తీవ్రతరం కావించేందుకు నాలుగు నెలల నుంచి ఆమరణ నిరసన దీక్ష చేస్తున్న రైతు నాయకుడు జగ్‌జిత్‌సింగ్ దల్లేవాల్‌ను, మరికొంత మంది నాయకులను అదుపులోకి తీసుకొని బంధించడం దుర్మార్గం. కేంద్ర బృందంతో చర్చల సమయంలో చేపట్టిన ఈ అణచివేత చర్యతో రైతుల, రైతు ఉద్యమాల పట్ల మోడీ ప్రభుత్వ కర్కశ వైఖరి మరోసారి వెల్లడైంది. రైతులు తాత్కాలికంగా ఏర్పాటు చేసుకున్న గుడారాలు, ట్రాలీలు, నిర్మాణాలను పోలీసులు జెసిబిలతో నేలమట్టం చేసి ఆందోళనకారులను చెల్లాచెదురు చేసి భయోత్పాతాన్ని సృష్టించింది పంజాబ్‌లోని ఆప్ ప్రభుత్వం. ఏడాది నుంచి బైఠాయించిన అన్నదాతలను ఉన్నపళాన పదే పది నిమిషాల్లో ఖాళీ చేయాలని హుకుం జారీ చేసి వెనువెంటనే వేలాది మంది పోలీసులు భద్రతా బలగాలను మోహరించి ఆపరేషన్ చేపట్టడాన్ని బట్టి బిజెపి, ఆప్ చేతులు కలిపాయని భావించాలి. మోడీ సర్కారు తెచ్చిన నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా నిర్వహించిన పోరాటానికి అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న ఆప్ మద్దతిచ్చింది. పంజాబ్‌లో అధికారంలోకి రాగానే కేంద్రంపై పోరాడుతున్న రైతులపై విరుచుకుపడింది. పార్లమెంట్ జరుగుతుండగా ఆప్ ఇటువంటి కర్కశానికి ఒడిగట్టడం గమనార్హం. మోడీ ప్రభుత్వం రైతులను ఆగంబట్టించే, సాగును కార్పొరేట్లకు అప్పగించే వినాశకర మూడు నల్ల వ్యవసాయ చట్టాలను దేశంపై రుద్దగా ఢిల్లీ సరిహద్దుల్లో కర్షకులు 2020-21 మధ్య సంవత్సరానికిపైగా నిరవధికంగా బైఠాయించారు. తుదకు మోడీ సర్కారు నల్ల చట్టాలను రద్దు చేసుకోవాల్సి వచ్చింది. ఆ సందర్భంగా ఎంఎస్‌పికి చట్టబద్ధత సహా పలు డిమాండ్లను అమలు చేస్తానంది. ఆ హామీలను ఏళ్లు గడిచినా అమలు చేయకపోవడంతో కేంద్రం వద్ద తేల్చుకునేందుకు ఎస్‌కెఎం, కెఎంఎం ఆధ్వర్యంలో రైతులు ఢిల్లీకి పయనమవగా పంజాబ్ సరిహద్దులో వారిని పోలీసులు అటకాయించడంతో అక్కడే బైఠాయించి ఆందోళన కొనసాగిస్తున్నారు. అప్పటికీ మోడీ ప్రభుత్వం చలించకపోవడంతో రైతు నేత దల్లేవాల్ గతేడాది నవంబర్ 26న ఆమరణ నిరాహారదీక్ష చేపట్టారు. దల్లేవాల్‌కు సంఘీభావంగా 121 మంది రైతులు సైతం ఆమరణ దీక్షకు కూర్చున్నారు. దల్లేవాల్ ఆరోగ్యం క్షీణిస్తుండటం, దేశ వ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం కావడంతో ఎట్టకేలకు ఫిబ్రవరి మధ్యలో చర్చలకు మోడీ సర్కారు ఒప్పుకుంది. ఇంత జరిగినా ఎంఎస్‌పికి చట్టబద్ధతపై కేంద్రం కట్టుబడకపోగా, సాగిస్తున్న సాగదీత, దాటవేత, మభ్యపెట్టే ఎత్తులు ప్రభుత్వ రైతు వ్యతిరేకతను ప్రస్ఫుటిస్తోంది. నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా సాగిన వీరోచిత రైతు పోరాటం ఒక్క మోడీ ప్రభుత్వానికే పరిమితం కాదు. ప్రభుత్వం మద్దతిస్తున్న అలాగే ప్రభుత్వానికి మద్దతిస్తున్న కార్పొరేట్లకు, కార్పొరేట్ అనుకూల విధానాలను సవాల్ చేసింది. అప్పుడు ఇచ్చిన హామీల అమలు కోసం ఇప్పుడు మరో పోరాటం మొదలైంది. ఇప్పుడే అమెరికా అధ్యక్షునిగా ట్రంప్ ఎన్నికయ్యాక సుంకాలపై చర్చలు ఊపందుకున్నాయి. మనం ఎగుమతి చేసే వ్యవసాయోత్పత్తులపై సుంకాలు తక్కువ వేయాలని, మనకు వచ్చే దిగుమతులపై సుంకాలు తగ్గించాలన్న డిమాండ్ అమెరికా, సామ్రాజ్యవాద దేశాల నుంచి వస్తోంది. అదే జరిగితే మన వస్తువుల ఎగుమతులు తగ్గుతాయి. మనకు వచ్చే దిగుమతులు పెరుగుతాయి. బయటి నుంచి వచ్చిన వస్తువులు మార్కెట్‌లో తక్కువ ధరకు లభిస్తే దేశీయ ఉత్పత్తులకు గిరాకీ తగ్గుతుంది. ఆ మేరకు వాటిని ఉత్పత్తి చేసే రైతులు నష్టపోవాల్సి ఉంటుంది. అమెరికాలో రైతులకు భారీ సబ్సిడీలు ఇస్తున్నారు. అందుచేత వారి సరుకులను తక్కువ ధరకు అమ్మగలుగుతారు. సుంకాల తగ్గింపు కూడా తోడైతే ఇంకా తగ్గుతాయి. ఇక్కడ మన ప్రభుత్వం ఉన్న సబ్సిడీలను ఎత్తివేసింది. ఎంఎస్‌పి కూడా అమలు చేయడం లేదు. అంటే మన రైతులు చితికిపోవడం ఖాయం. ఈ నేపథ్యంలో ట్రంప్ టారిఫ్ యుద్ధానికి సన్నద్ధమైన ఈ సమయంలోనే ఏడాదిగా ఆందోళన చేస్తున్న పంజాబ్ రైతులపై రాజ్యం అణచివేతకు పాల్పడటం యాదృచ్ఛికంగా కనిపించట్లేదు. నయా ఉదారవాద విధానాల పర్యవసానాలు ఇలానే ఉంటాయి. వాటిని వదిలించుకోకపోతే రైతుకు రక్షణ లేదు. ఈ దేశానికి ఆహార భద్రతా ఉండదు.



ఎడిటర్ : కె. సునీల్‌కుమార్

(మొదటి పేజీ తరువాయి)

## ఎంపీల జీతాలు పెరిగాయ్ !

ఎంపీల నెల జీతం లక్ష ఉంటే ఇపుడు అదనంగా మరో 24 వేల రూపాయలు పెరిగాయన్న మాట. ఇక ఎంపీల రోజు వారీ భత్యం కింద గతంలో రెండు వేలు చెల్లిస్తే ఇపుడు దానిని 2500 రూపాయలకు పెంచారు. ఈ విధంగా పెంచిన జీతాలు భత్యాలు పెన్షన్లు అన్నీ కూడా 2023 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వస్తాయని పేర్కొన్నారు. రెండేళ్ళ ముందు నుంచే ఈ పెరిగిన మొత్తాలను ప్రస్తుత ఎంపీలు అందుకుంటారన్న మాట. వ్యయ ద్రవ్యోల్బన సూచిన ప్రకారం ఎంపీల జీతభత్యాలను కేంద్రం పెంచింది. దీని ప్రకారం ప్రతీ అయిదేళ్ళకూ ఈ విధంగా పెంచాల్సి ఉంటుంది. చివరి సారిగా 2018లో ఎంపీల జీతాలు పెరిగాయి. ఇపుడు మరోసారి ఈ విధంగా పెంచేశారు. కేవలం జీతాలు మాత్రమే కాదు భత్యాలు అంటే ఎంపీలు తమ నియోజకవర్గం పరిధిలో ప్రజలతో కలసి సమస్యలను తెలుసుకునేందుకు పర్యటించేందుకు డెబ్బై వేల రూపాయలను భత్యంగా ఇస్తారు. ఇక వీటితో పాటుగా పార్లమెంట్ సమావేశాలు జరిగే వేళలలో నెలకు అరవై వేల రూపాయలను అలవెన్స్ గా ఎంపీలకు ఇస్తారు. అలాగే ప్రతీ రోజూ సభకు హాజరయ్యేందుకు రెండు వేల రూపాయలు చెల్లిస్తారు. ఈ తాజా పెరుగుదలతో వీటిలో కూడా పెంపు కనిపిస్తుంది అని అంటున్నారు. మొత్తం మీద చూస్తే జీవిత కాలంలో అయిదేళ్ళ పాటు ఎంపీగా పనిచేస్తే నెలకు లక్షలాది రూపాయలతో పాటు జీవిత కాలమంతా పెన్షన్ అలాగే ప్రయాణ సదుపాయాలలో రాయితీ ఇతర సదుపాయాలలో రాయితీ కలుపుకుని ఎంపీలకు ఈ దేశం చాలానే ఇస్తోంది.

## అమెరికాలో ఇక విద్యార్థులు చదువుకోలేరు

వీటిలో 2.79 లక్షల దరఖాస్తులను అధికారులు తిరస్కరించారు. అంతకు ముందు సంవత్సరం 2022-23లో కూడా ఇదే పరిస్థితి కొనసాగింది. ఆ ఏడాది 6.99 లక్షల దరఖాస్తులు రాగా, 2.53 లక్షల దరఖాస్తులను తిరస్కరించారు. ఈ పరిస్థితి గత దశాబ్దంతో పోలిస్తే తీవ్రంగా మారింది. 2013-14 ఆర్థిక సంవత్సరంలో 7.69 లక్షల మంది విద్యార్థులు వీసాల కోసం దరఖాస్తు చేసుకుంటే, కేవలం 1.73 లక్షల దరఖాస్తులు మాత్రమే తిరస్కరణకు గురయ్యాయి. అంటే, అప్పటి తిరస్కరణ రేటు 23 శాతంగా ఉండగా, గత ఏడాది అది 41 శాతానికి పెరగడం గమనార్హం. అమెరికా ప్రభుత్వం దేశాల వారీగా తిరస్కరణ గణాంకాలను వెల్లడించనప్పటికీ, భారతీయ విద్యార్థులకు మాత్రం ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోంది. 2024 సంవత్సరం మొదటి తొమ్మిది నెలల గణాంకాలను పరిశీలిస్తే, భారతీయ విద్యార్థులకు ఎఫ్-1 వీసాల జారీ 38 శాతం తగ్గిపోయింది. కోవిడ్ మహమ్మారి తర్వాత భారతీయ విద్యార్థులకు ఈ స్థాయిలో వీసాల సంఖ్య తగ్గడం ఇదే మొదటిసారి. బ్యూరో ఆఫ్ కాన్సులర్ అఫైర్స్ నెలవారీ నివేదికల ప్రకారం, 2024 జనవరి నుంచి సెప్టెంబరు మధ్య కేవలం 64 వేల మంది భారతీయ విద్యార్థులకు మాత్రమే ఎఫ్-1 వీసాలు జారీ చేయబడ్డాయి.

## తమ్మినేని నకిలీ డిగ్రీ సర్టిఫికెట్ల ఉచ్చు

2022 నుంచి ఈ వ్యవహారంపై పోరాటం చేస్తున్నారు. ఎట్టకేలకు ఎమ్మెల్యే కూన పోరాటం ఫలించడంతో తమ్మినేనిపై విజిలెన్స్ విచారణకు ప్రభుత్వం ఆదేశించింది. ఎమ్మెల్యే కూన రవికుమార్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం రాజకీయంగా ప్రత్యర్థులు. మరీ ముఖ్యంగా ఈ ఇద్దరూ మామా అల్లుళ్లు. దగ్గర బంధువులైనా ఆ ఇద్దరి మధ్య రాజకీయ వైరం చాలా కాలంగా కొనసాగుతోంది. గతంలో టీడీపీలో పనిచేసిన సీతారాం ఆ తర్వాత పీఆర్పీ, కాంగ్రెస్, వైసీపీ పార్టీల్లో ప్రయాణం చేశారు. కానీ, కూన తొలి నుంచి టీడీపీని అంటిపెట్టుకునే ఉన్నారు. 2009లో పీఆర్పీ నుంచి తమ్మినేని, టీడీపీ నుంచి కూన రవికుమార్ పోటీ చేశారు. అయితే ఆ ఎన్నికల్లో ఇద్దరూ ఓటమి చెందారు. అప్పట్లో కాంగ్రెస్ నుంచి పోటీచేసిన బొడ్డేపల్లి సత్యవతి ఎమ్మెల్యేగా గెలిచారు. అయితే 2014లో కూన, 2019లో తమ్మినేని, మళ్లీ గత ఏడాది జరిగిన ఎన్నికల్లో కూన ఎమ్మెల్యేలు అయ్యారు. అయితే 2019లో తమ్మినేని గెలిచి స్పీకర్ అయ్యాక, వైసీపీ ప్రభుత్వంలో ప్రస్తుత ఎమ్మెల్యే కూన టార్గెట్ గా ఎన్నో కేసులు నమోదయ్యాయి. అర్ధరాత్రి కూడా ఆయన ఇంటిపై పోలీసులు దాడి చేయడంతో రాజకీయ వైరం బాగా ముదిరిపోయింది. ఈ క్రమంలోనే తమ్మినేని ఫేక్ సర్టిఫికెట్ల గుట్టు రట్టైంది. ఎన్నికల అఫిడవిట్ లో తాను ఇంటర్ వరకు చదువుకున్నట్లు చెప్పిన తమ్మినేని, 2020లో హైదరాబాద్‌లోని మహాత్మాగాంధీ లా కాలేజీలో అడ్మిషన్ తీసుకున్నారని ఎమ్మెల్యే కూన ఆరోపిస్తున్నారు. స్పీకర్ గా పనిచేసిన వ్యక్తి నైతిక విలువలు పాటించాలని సూచిస్తున్న ఎమ్మెల్యే కూన తన ప్రత్యర్థి తమ్మినేని మాత్రం వదిలిపెట్టేది లేదన్నట్లు సంకేతాలు పంపుతున్నారు. 2018లో అంబేడ్కర్ ఓపెన్ యూనివర్శిటీ నుంచి డిగ్రీ చదవినట్లు తమ్మినేని ఫేక్ సర్టిఫికెట్ తయారు చేశారని, ఆర్టీఐ యాక్ట్ ద్వారా ఆ యూనివర్శిటీని సంప్రదిస్తే తమ్మినేని డిగ్రీ సర్టిఫికెట్‌లో పేర్కొన్న రిజిస్టర్ నంబర్‌తోగానీ, పరీక్ష రాసినట్టు పేర్కొన్న సెంటర్ నంబర్‌లోగాని పరీక్ష రాయలేదని తేలిందని ఎమ్మెల్యే కూన చెబుతున్నారు. దీంతో తమ్మినేని దొంగ సర్టిఫికెట్లపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ వ్యవహారంపై గత ప్రభుత్వంలోనే కూన రవికుమార్ ఫిర్యాదు చేశారు. రాష్ట్రపతి, తెలంగాణ, ఏపీ గవర్నర్లు, ఆనాటి సీఎం జగన్‌కు ఫిర్యాదు చేశారు.

## పవన్ వ్యూహం !

చేయాలో అన్నది పవన్ ఇపుడు ఆలోచిస్తున్నారు. 2024 సాధారణ ఎన్నికల్లో జనసేనకు 21 సీట్లు దక్కాయి. అలాగే ఆరేడు శాతం ఓటు బ్యాంక్ సొంతం అయింది. కానీ ఏపీలో నలభై శాతం ఓటు బ్యాంక్ పొందడమే పవన్ మార్క్ టార్గెట్ అని అంటున్నారు. అది జరగాలీ ఏపీలో బలంగా ఉన్న టీడీపీ వైసీపీలో ఒక పార్టీ పొలిటికల్ గా ఎలిమినేట్ కావాలి. టీడీపీ గ్రాస్ రూట్ లెవెల్ దాకా బలంగా ఉంది. పైగా నారా లోకేష్ ఆ పార్టీకి భవిష్యత్తు నాయకుడిగా బలంగా ఉన్నారు. దాంతో టీడీపీని దెబ్బ తీయడం అసాధ్యం. అదే సమయంలో వైసీపీ తీరు చూస్తే ఒంటి స్తంభం మేడలా ఉంది. ఆ పార్టీకి సర్వం సహా జగనే. ఆయన చుట్టూనే అల్లుకున్న పార్టీ. ఇక వైసీపీకి జగన్ ఎంత బలమో అంత బలహీనం కూడా అని గడచిన కాలంలో రుజువు అయింది. దాంతో పాటు వైసీపీ 2024లో ఘోరంగా ఓటమి పాలు అయింది. దాంతో వైసీపీని దెబ్బతీయడానికి ఇదే తరుణం అని పవన్ భావిస్తున్నారు అని అంటున్నారు. వైసీపీలో ఉన్న వారికి టీడీపీలో నేరుగా వెళ్ళి చేరడానికి ఇబ్బంది. అలాంటి వారికి జనసేన ఒక బలమైన ఆల్టర్నేషన్ గా కనిపిస్తుంది అని అంటున్నారు. వైసీపీ చుట్టూ ఉన్న బలమైన సామాజిక వర్గాన్ని ఆకట్టుకుంటే కనుక ఏపీ రాజకీయాల్లో జనసేన తిరుగులేని పార్టీగా ఎదుగుతుదని భావిస్తున్నారు. అందుకే ఆయన రాయలసీమలోనే ఎక్కువగా పర్యటిస్తునారు. ఒక కీలక సామాజిక వర్గం నాయకులను కొనియాడుతున్నారు. వారికి జనసేన అండగా ఉంటుందని చెబుతున్నారు. దీంతో పాటు ఆయన మరో వ్యూహాన్ని కూడా రచిస్తున్నారు. ఏపీలో 2029 ఎన్నికల్లో జనసేన టీడీపీ విడిగా పోటీ చేస్తే వైసీపీకి చాన్స్ ఉంటుందని ఎవరైనా భావిస్తే అది పొరపాటు అని ఒకటికి పదిసార్లు చెబుతున్నారు. మరో పదిహేనేళ్ళ పాటు కూటమి ఏపీలో కొనసాగుతుంది అని పవన్ చెప్పడం వెనక ఆంతర్యం ఇదే అంటున్నారు. జనసేన టీడీపీ కలసే ఉంటాయన్న సందేశాన్ని అలా ఆయన ఇస్తున్నారు. ఈ రెండు పార్టీలు కలసి ఉన్నంతకాలం ఏపీలో వైసీపీకి అధికారం దక్కదని కూడా స్పష్టంగా చెబుతున్నారు. అంటే ఒక వైపు టీడీపీతో జనసేన కలసి ఉంటుందని చంద్రబాబే సీఎం గా ఉండాలని చెబుతూ టీడీపీని మెప్పిస్తున్న పవన్ అదే సమయంలో వైసీపీని ఎన్నటికీ అధికారంలోకి రానీయమని చెప్పడం ద్వారా ఫ్యాన్ పార్టీ నేతలకు ఉక్కబోత కలిగేలా చేస్తున్నారు. ఏపీలో ఉన్న సామాజిక రాజకీయ సమీకరణలను పరిగణనలోకి తీసుకున్న వారు ఎవరైనా కూటమి అధికారంలో ఉంటే ఓట్లు చీలకుండా ఉంటే వైసీపీకి కష్టమే అని భావిస్తారు. అలా వైసీపీ నేతలలో కూడా చర్చ రావాలని ఆ విధంగా వారు జనసేన వైపుగా అడుగులు వేయాలన్నదే పవన్ మాస్టర్ ప్లాన్ అని అంటున్నారు. మరి పవన్ మార్క్ వ్యూహానికి వైసీపీ నేతలు పడతారా అన్నదే చర్చగా ఉంది. రాజకీయాల్లో రెండు రెళ్ళు నాలుగు అన్ని వేళలలో కావు అని అంటారు. వైసీపీలో ఉన్న వారు అంతా అనుభవం ఉన్న వారే. పైగా పొత్తుల ఎత్తులు అన్ని ఎన్నికల్లోనూ పారతాయా అంటే అది కూడా డౌటే అని చెబుతారు. దాంతో కూటమి ఎప్పటికీ కలిసే ఉంటుంది ఓట్లు చీలనివ్వమని పవన్ చెబుతున్నది విపక్షంలో అయితే ఒకలా ఉంటుంది కానీ అధికారంలో ఉన్నపుడు చెబితే వేరేగా మారుతుందని లెక్క వేసే వారు ఉన్నారు. దాంతో వైసీపీ నుంచి జనసేనలోకి పెద్ద ఎత్తున చేరికలు ఉంటాయా లేక ఫ్యాన్ పార్టీదే భవిష్యత్తు అని నేతలలో ధీమా కొనసాగుతుందా అన్నదే చూడాల్సి ఉంది. మొత్తానికి అయితే పవన్ ఒక వైపే చూస్తున్నారు. వైసీపీనే గురి పెడుతున్నారు. దాని ఫలితాలు ఏమిటి అన్నది కాలమే చెప్పాలని అంటున్నారు.

## కూటమి పవర్ మూడేళ్ళే!

మరే ప్రభుత్వం ఆదుకోలేదని అన్నారు ఇంపుట్ సబ్సిడీతో పాటు వారి కోసం అనేక చర్యలను తీసుకున్నామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని అన్నారు. రైతులను కూటమి సర్కార్ ఆదుకోవడం లేదని అన్నారు. అయితే రైతులు ఏమీ దిగాలు చెందాల్సిన అవసరం లేదని జగన్ అన్నారు. కళ్ళు మూసుకుంటే ఏడాది గడచిపోయింది. ఇక మరో మూడేళ్ళు ఓపిక పట్టండి వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. రైతులకు అన్ని విధాలుగా మేలు చేస్తామని జగన్ హామీ ఇచ్చారు. జగన్ విపక్ష నేతగా హామీ ఇవ్వడంలో తప్పు లేదు. మరోసారి తాము అధికారమలోకి వస్తామని చెప్పుకోవడంలోనూ తప్పు లేదు కానీ ఈ మూడేళ్ళు గడువు ఏంటి అని అంతా అడుగుతున్నారు. ఏపీలో 2024 మేలో ఎన్నికలు జరిగాయి. జూన్ లో ప్రభుత్వం కొలువు తీరింది. అంటే 2029 లోనే మళ్లీ ఎన్నికలు రావాల్సి ఉంది. జగన్ చెప్పినట్లుగా మరో రెండు నెలలు కూడా కలుపుకుని ఒక ఏడాది కూటమి ప్రభుత్వానికి నిండిందే అనుకుందాం. కానీ ఇంకా నాలుగేళ్ళ అధికారం కూటమికి ఉంది కదా అని అంటున్నారు. 2025లో ఇపుడు అంతా ఉన్నారు. ఈ రోజుకు కచ్చితంగా నాలుగేళ్ళకు పైగా కూటమి చేతిలో అధికారం ఉంటుంది. అపుడు కదా ఎన్నికలు అని అంటున్నారు. ఒకవేళ జగన్ భావిస్తున్నట్లుగా జమిలి ఎన్నికలు 2028లో జరుగుతాయని అనుకున్నా ఆ దిశగా అయితే ఎవరికీ ఆశలు అయితే లేదు. జమిలి ఎన్నికలు అంటే అతి పెద్ద తతంగంగా ఉంటుంది. ఎన్నో అంశాలలో రాజ్యాంగ సవరణ చేయాల్సి ఉంది. ఈ రోజున దేశంలో బీజేపీతో సహా ఎవరూ జమిలి ఎన్నికల గురించి ఆలోచన చేయడం లేదు అని గుర్తు చేస్తున్నారు. ఎన్నికలు పెడితే తెలంగాణాలో అధికారం మాదే అని భావిస్తున్న బీజేపీ కూడా 2028 చివరి దాకా వేచి చూడాలని అనుకుంటోంది. అలాంటపుడు ఒక్క జగన్ మాత్రమే జమిలి ఎన్నికలను నమ్ముకున్నారా అన్న చర్చ వస్తోంది. నిజంగా బీజేపీ పట్టుబట్టి జమిలి ఎన్నికలను తెస్తే ఏపీ లాంటి చోట ఎన్డీయేను గెలిపించుకోకుండా ఉంటుందా అన్న చర్చ కూడా ఉంది. మొత్తానికి చూస్తే జగన్ 2029లో అధికారంలోకి వస్తామని చెప్పడం మంచిదని అంటున్నారు. మూడేళ్ళే కూటమికి పవర్ అంటే లెక్కలలో ఎక్కడో తేడా కొడుతోందని అంటున్నారు.

## విద్యుత్ మీటర్ రీడర్లు ఆందోళన

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు బుధవారం అమలాపురం జిల్లా కలెక్టర్ కి తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్మార్ట్ మీటర్లు బిగిస్తున్న సందర్భంలో మీటర్ రీడర్స్ ఉపాధి కోల్పోయే ప్రమాదం వుందన్నారు. విద్యుత్ సంస్థను నమ్ముకొని గత ఇరవై మూడు సంవత్సరాలనుండి స్పాట్ బిల్లింగ్ చేసుకొని (విద్యుత్ బిల్లు లు )చాలీచాలని జీతాలతోసంస్థను నమ్ముకొని జీవనం కొనసాగిస్తున్నాము అని, ఇప్పుడు తమ మనుగడే ప్రశ్నార్థకంగా మారిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమకు తమ కుటుంబాలకు న్యాయం చేయమని వినతిపత్రం ఇచ్చామని నాయకులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అమలాపురం యూనియన్ డివిజన్ ప్రెసిడెంట్ పి.నాగబాబు, వైస్ ప్రెసిడెంట్ ఆర్.రాజు,సెక్రటరీ తోట ప్రసాద్,కె. లక్ష్మణ్ అన్ని మండలాల విద్యుత్ మీటర్ రీడర్లు యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

## అతివేగం ప్రమాదకరం

వెళ్లాలని తెలియచేసే జిగ్ జాగ్ స్టాపర్స్ను ఏర్పాటు చేయడం జరిగింది. వాహనాల నడుపు వ్యక్తులు నెమ్మదిగా వెళ్ళవలెనని, ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాలు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయడం, వేగంగా వెళ్లడం వలన జరుగుతున్నాయని దయచేసి వాహనదారులు మీ ఇంటి వద్ద మీరాక కోసం ఎదురుచూస్తున్న తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు తమ కోసం ఎదురుచూస్తూ ఉంటారని గుర్తించి ట్రాఫిక్ రూల్స్ ని పాటిస్తూ నిదానంగా వెళ్లాలని రాయవరం ఎస్సై డి సురేష్ బాబు తెలిపారు.

## ప్రైవేటుకు దీటుగా వైద్య సేవలు

వ్యవహరించి పనిచేయడం మరిచిపోయి రోగులను చీదరించుకునేవారని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఆ పరిస్థితిని సరిదిద్ది, సమస్యలు తొలగించేందుకు ఆసుపత్రి కమిటీ వేశామని చెప్పారు. ఈ 9 నెలల్లో 20 సార్లు ఆసుపత్రిని సందర్శించి,రోగుల సమస్యలు విని, లోపాలు తెలుసుకుని పరిష్కారానికి చర్యలు చేపట్టామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. మార్చురీలో శవాలమీద డబ్బు సంపాదించే వారందరిని గుర్తించి ఏరి పారేస్తున్నామని అన్నారు. చనిపోయినవారి కుటుంబ సభ్యులు బాధలో ఉంటే వారిని రూ.10 వేలు, రూ.15 వేలు డిమాండ్ చేయడం రాబందులా మాదిరి పీక్కు తినడమేనని, వారిని తమ నాయకులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారని అలాంటివారిని టెర్మినేట్ చేస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వైద్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ రివ్యూ చేసి సిబ్బంది కొరత తీర్చడానికి హామీ ఇచ్చారని, అయినా ఇంకా 40 శాతం సిబ్బంది కొరత ఉందని ఆయన చెప్పారు. ఈ లోటు భర్తీ చేసి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఐఎంఏ వైద్యులు సహకారం కోరినట్లు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. గతంలో వైసీపీ ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల ఐఎంఎ వైద్యులు దూరమయ్యారని, తాము కోరిన వెంటనే వారి సేవలు మళ్ళీ అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఇప్పటికీ డ్యూటీ డాక్టర్ వెంటనే రావడం లేదని పలువురు వాట్సాప్ మెసేజ్ లు పెడుతున్నారని, దానిని సరిదిద్దాలని ఆయన కోరారు. ఈ ఆసుపత్రిలో కష్టపడి పనిచేసేవారు ఎక్కువగా ఉన్నారని, అవినీతిపరులు తక్కువగా ఉన్నారని వారిని కూడా దారిలో పెడతామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ స్పష్టం చేశారు. మార్చురీకి ఇచ్చిన రూ.50 లక్షల విలువైన ఫ్రీజర్లను రోటరీ క్లబ్ నిర్వహిస్తోందని, ఆర్ వో ప్లాంటు ఏర్పాటు చేశామని, పేపరు మిల్లు ద్వారా రూ.50 లక్షలు మంజూరు చేసినట్లు చెప్పారు. 150 పడకల గైనిక్ ఎం.సి.హెచ్. బ్లాక్ ను సిద్ధం చేశామని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే ఆసుపత్రిలో గైనిక్ ఎం.సి.హెచ్.బ్లాక్, రూ.1.5 కోట్లతో ఏర్పాటు చేసిన ఫైబ్రో లివర్ స్కాన్ ను ప్రారంభించారు. లివర్ కు సంబంధించిన ఒక్కో స్కాన్ కు రూ.5 వేలని వైద్యులు వివరించారు. మీడియా సమావేశంలో టిడిపి నాయకులు కాశి నవీన్ కుమార్, రెడ్డి మణేశ్వరరావు, ఉప్పులూరి జానకి రామయ్య, కడలి రామకృష్ణ, మరుకుర్తి రవి యాదవ్, రాచపల్లి ప్రసాద్, దాస్యం ప్రసాద్, సంసాని ప్రసాద్, బొమ్మనమైన శ్రీను, మహబూబ్ ఖాన్, కేబుల్ మురళి, చాపల చిన్న రాజు, గుబ్బల కుమార్, చింతపల్లి నాని, కవులూరి వెంకట రావు, అజ్జరపు రమేష్, దుత్తరపు గంగాధర్, సలాది ఆనంద్, ఆడారి లక్ష్మీ నారాయణ, కానేటి ప్రభుదాస్, వానపల్లి శ్రీనివాస్, మదినా సాహెబ్, బోను ఈశ్వరి, కానేటి కృపామణి, తుళ్ళి పద్మ, దొడ్ల బాల, మోత నాగలక్ష్మి, దొంగ నాగమణి, అల్లూరి లక్ష్మీ, కర్ణం లక్ష్మీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి జిల్లా ఎస్పీ అర్జీలు స్వీకరణ

రకాల అర్జీలను స్వీకరించి, వారి కష్టాలను, బాధలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెనువెంటనే నేరుగా సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో పరిష్కరించి, సత్వరమే న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచ్చినారు. సోమవారం జిల్లా కార్యాలయం లో గల సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమంలో జిల్లా ఎస్పీ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ అర్జీలకు నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో చట్ట పరిధిలో వాటినీ పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నేటి పోలీసు "పి.జి.ఆర్.ఎస్" కార్యక్రమానికి 29 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు, దొంగతనం కేసులు మరియు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించడమైనది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్)అల్లూరి వెంకట సుబ్బరాజు పాల్గొన్నారు.

## రంజాన్ మాసం ఔన్నత్యం

నిర్వహించుకునే రంజాన్ మాస ఉపవాసాల్లో త్యాగం, ప్రేమ, సోదర భావం స్పష్టం చేస్తుందని కాకినాడ సిటీ మాజీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్థానిక జామియా మసీద్ లో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సిటీ కి చెందిన వైకాపా నాయకులు ఆయన కు భారీ ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం దువ్వాలో ఎమ్మెల్యే ద్వారంపూడితో పలువురు ముస్లిం మాతగురువులు, పెద్దలు పాల్గొన్నారు. తదుపరి విందు కార్యక్రమంలో పాల్గొన్ని రంజాన్ మాస ఔన్నత్యాన్ని వివరిస్తూ ముస్లీమ్ సోదరులు అంతా ఇదే ఐక్యతను చాటి చెప్పాలని కోరారు. జామియా మసీద్ అధ్యక్షులు అజద్దిన్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఖలీద్ అజ్జు, భాషా, రెహ్మాన్ ఖాన్.. వైకాపా నాయకులు సుంకర విద్యా సాగర్, చెక్కా చక్రవర్తి,బాబీ, బొజ్జంగి సుధాకర్, బెండా విష్ణు, పశుపులేటి చంద్ర శేఖర్, పలువురు ముస్లిం నాయకులు ఉన్నారు.

## పేదరికంపై పీ4 అస్త్రం

వెల్లడించారు. మొదటి విడతలో 20 లక్షల కుటుంబాలకు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి కలుగుతుందని పేర్కొన్నారు. 2029 కల్లా పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. పీ4 కార్యక్రమాన్ని ఉగాది రోజున ప్రారంభిస్తున్న నేపథ్యంలో, సోమవారం సచివాలయంలో ఆ కార్యక్రమం నిర్మాణంపై సీఎం సమీక్ష నిర్వహించి ఆమోదం తెలిపారు. ఎన్నారైలు సహా పేదలకు మద్దతుగా నిలిచేందుకు స్వచ్ఛందంగా ముందుకొచ్చే ఎవరైనా ఈ వేదికను వినియోగించుకోవచ్చని ఈ సందర్భంగా చెప్పారు. కార్యక్రమంలో భాగస్వాములు కావాలని ఎవరిపైనా ఒత్తిడి చేయవద్దని అధికారులకు సూచించారు. దాతలను, లబ్ధిదారులను ఓ వేదికపైకి తీసుకురావడం వరకే ప్రభుత్వ పాత్ర పరిమితం అని స్పష్టం చేశారు. ప్రభుత్వం తరఫున ఎవరికీ అదనంగా ఆర్థిక సాయం అందబోదని వెల్లడించారు.

**పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక :** లబ్ధిపొందే పేద కుటుంబాలను "బంగారు కుటుంబం"గా, సాయం చేసే సంపన్న కుటుంబాలను "మార్గదర్శి"గా పిలవాలని సీఎం సూచించారు. లబ్ధిదారుల ఎంపికలో తప్పులు లేకుండా చూడాలని, తద్వారా సహాయం చేయడానికి ముందుకొచ్చేవారిలో స్ఫూర్తిని నింపాలని సూచించారు. వివాదాలకు తావులేకుండా, పారదర్శకంగా గ్రామ, వార్డు సభల ద్వారా లబ్ధిదారుల తుదిజాబితాను రూపొందించాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలకు, పీ4 పథకానికి ఎలాంటి సంబంధం ఉండదని, సమాజంలో అట్టడుగున ఉన్న వారికి చేయూత అందించడమే పీ4 ముఖ్య ఉద్దేశమని తెలిపారు. కార్యక్రమంపై ప్రజలు గందరగోళానికి గురికాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఉగాది రోజున అమరావతిలో జరిగే ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతిగ్రామం నుంచి ఒక్కరైనా హాజరయ్యేలా చూడాలని, ప్రతి నియోజకవర్గం నుంచి ఒక బస్సు ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్రంలో పేదరిక నిర్మూలన జరిగేంతవరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని సీఎం తెలిపారు.

**మూడో విడత నామినేటెడ్ పదవులు :** నామినేటెడ్ పదవుల భర్తీ కోసం టీడీపీ అధిష్టానం కసరత్తు చేస్తోంది. ఈ నెల 30న ఉగాది పర్వదినాన మూడో విడత జాబితా విడుదల చేయాలని కృతనిశ్చయంతో ఉంది. అయితే ఈ సారికి వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ)ల భర్తీకే పరిమితం కావాలని భావిస్తుండడంతో కీలకమైన కార్పొరేషన్లను ఆశిస్తున్న ఆశావహులకు నిరాశేనని చెప్పవచ్చు.

# విశ్వం వాయిస్

అవినీతిపై- అక్షరసమరం...



కాకినాడ తూర్పు గోదావరి
డా బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ

మంగళవారం
మార్చి/25/2025

3

www.viswamvoice.com


## రామచంద్రపురంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో
# అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**- మహిళల ఆర్థిక పరిపుష్టి కోసం కృషి - మహిళలపై దాడి చేస్తే ఉపేక్షించేది లేదు**
**- మహిళల రక్షణ కోసం శక్తి యాప్ - కార్మిక శాఖ మంత్రి సుభాష్**

**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** సృష్టికి మూలం అన్నిటిలో సగభాగం ఐన మహిళలు నింగి నుంచి నేలదాకా అన్ని రంగాల్లో పోటీ పడుతూ ముందుకు దూసుకు పోతున్నారని, మహిళల భద్రత,గౌరవం, సాధికారత లక్ష్యంగా, మహిళా అభ్యున్నతే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని మంత్రి సుభాష్ అన్నారు. సోమవారం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ రామ చంద్రపురం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు డాక్టర్ చెలికాని రామారావు స్మారక భవనంలో ఐసిడి ఎస్ సిడిపిఓ వరహాలక్ష్మి అధ్యక్షతన వైభవంగా, కన్నుల పండుగగా జరిగాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సుభాష్ మాట్లాడుతూ నారీ లోకానికి మహిళా దినోత్సవ శుభా కాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి మహిళా సాధికారత కోసమే పని చేస్తుందన్నారు.గతంలో ఎన్నడూ లేనివిధంగా బడ్జెట్లో మహిళా శిశు సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం రూ.4,332 కోట్లు హెచ్చించిందన్నారు. మహిళలు శక్తి యాప్‌ను డౌన్లోడ్ చేసుకుని ఆపద సమయాల్లో రక్షణ పొందాలని సూచించారు. మహిళలు ఉన్నతంగా చదువుకోవాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలన్నారు. భారత సంతతికి చెందిన హ్యోమ



గామి సునీతా విలియమ్స్, మదర్ థెరిసా, ఝాన్సీ లక్ష్మీబాయి, సావిత్రిబాయి పూలే, సరోజినీ నాయుడులను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. స్త్రీ లేకుండా సృష్టి లేదని, మహిళ లు విద్యతోనే మనుగడ సాధించగలరన్నారు. కుటుంబ వ్యవస్థను సక్రమంగా నడపగలిగిన సత్తా,ఘనత మహిళకే సాధ్యమన్నారు. మహిళకు ఆస్తి హక్కు కల్పించడం ద్వారా పురుషులతో సమాన హోదా కల్పించారని ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీలు ప్రదర్శించిన నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నా యి. ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి సుభాష్ ను,మరో అతిధి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంను ఈ సందర్భంగా ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీనాయకులు పోలిశెట్టి చంద్రశేఖర్,ఎంఈఓ నాగేశ్వరి,డాక్టర్ కవిత, అంగన్వాడి అసోసియేషన్ జిల్లా కార్యదర్శి మేడిశెట్టి దుర్గ, ప్రాజెక్ట్ అధ్యక్షురాలు వీరలక్ష్మి,సూపర్వైజర్లు, టీచర్లు ఆయాలు పాల్గొన్నారు.అనంతరం కేకు కోసి శుభాకాంక్షలు తెలియజేశారు.

**మహిళలకు మెండుగా ఉపాధి అవకాశాలు**

రామచంద్రపురం నియోజవర్గంలోని మహిళలకు ఆర్థిక పరిపుష్టి కలిగేలా త్వరలో 30 చిన్న,మధ్య తరహా పరిశ్రమలు ఏర్పాటు రానున్నాయని మంత్రి సుభాష్ వెల్లడించారు. వీటి ఏర్పాటుతో మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతా యన్నారు. ఇప్పటికే కుట్టు మిషన్ శిక్షణ,ఎంబ్రాయిడరీ, బ్యూటీ పార్లర్, ఆర్గానిక్ ఫార్మింగ్,పచ్చళ్ళు తయారీ వంటి శిక్షణ ఇచ్చేందు కు కృషి జరుగుతుందన్నారు. శిక్షణతో పాటు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని భరోసా ఇచ్చారు.అర్హులైన మహిళలు ఈ అవకాశా లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నిరుపేదలు లేని, నిరుద్యోగం లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని తన ఆశయమని మంత్రి సుభాష్ ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## ఆర్టీసీ నూతన బస్సులను
## ప్రారంభించిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ ఆధ్వ ర్యంలో రావులపాలెం బస్ డిపోకు నూతనంగా సమ కూర్చిన రెండు అల్ట్రా డీలక్స్ బస్సులను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో గుత్తుల రాంబాబు, జక్కంపూడి వెంకటస్వామి,మైగపుల గురవయ్యనాయుడు, నందం సత్యనారాయణ, ధరణాల రామకృష్ణ, కోట వెంకటేశ్వరరావు మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇక నుండి మున్సిపల్ ఆఫీస్ టిడ్కోలో..


**- ఏప్రిల్ ఒకటి నుంచి అమలు - ప్రజలు అందరూ గమనించాలి**
**- మున్సిపల్ అధికారుల సమావేశంలో ఎమ్మెల్యే వేగుళ్ళ**



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** మండపేట పట్టణంలో గొల్లపుంత కాలనీ నందు నిర్మించిన 6128 టిడ్కో అపార్ట్మెంట్‌లకు గాను 2565 మందికి ప్లాట్లు అప్పగించటం జరిగిందని, ఇంకనూ 3563 మందికి ప్లాట్లు అప్పగించాల్సి ఉండగా 95 శాతం పనులు పూర్తిఅయినప్పటికీ మిగిలిన పనులు పూర్తిచేసి లబ్దిదారులకు అప్పగించటంలో టిడ్కో మరియు మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వర రావు అన్నారు. ఈ విషయాన్ని ప్రజలందరూ గమనించి ఏప్రియల్ 1వ తారీఖు నుండి మున్సిపల్ సేవలు కొరకు టిడ్కో అపార్ట్మెంట్స్ నందు ఏర్పాటు చేయు మున్సిపల్ కార్యాలయంలో సంప్రందించాలని తెలియజేశారు.

## జిఎస్ఎన్ కుమార్తె రజస్వల వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్సీ ఇజ్రాయెల్

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లవరం మండలం దేవగుప్తం గ్రామానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ గెడ్డం సత్యనారాయణ (జి ఎస్ ఎన్ ) కుమార్తె సత్య రజస్వల వేడుకలో ఆంధ్రప్రదేశ్ శాసన మండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయెల్ పాల్గొని సత్య ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం లో ఆంధ్ర ప్రభ స్టాఫ్ రిపోర్టర్ ఎమ్ ఎన్ వి ప్రసాద్,యాళ్ల దొరబాబు, అల్లవరం ఎంపీపీ ఇళ్ల శేషారావు,గెడ్డం సంపదరావు, వైస్సార్సీపీ మండల అధ్యక్షులు కొనుకు బాపూజీ, వైస్ ఎంపీపీ వడ్డి గంగ, తుమ్మలపల్లి ఎంపీటీసీ పులుసుగంటి రాజేశ్వరి, ఎన్ ఆర్ ఈ జి ఎస్ సిబ్బంది, అల్లవరం రిపోర్టర్స్,పలువురు అధికారులు పాల్గొని జి ఎస్ ఎన్ కుమార్తె ను



ఆశీర్వదించారు.

## జిల్లాలో మత్స్యకారుల జీవనోపాదుల కల్పన ద్వారా భరోసా కల్పించాలి : జెసిటి.నిషాంతి



**అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్:** సోమవారం సాయంత్రం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా స్థాయి మత్స్య కార కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి జాతీయ హరిత ట్రిబ్యు నల్ నిబంధనలను ఉల్లంగించిన ఆక్వా చెరువులు ధ్వంసం, మత్స్య సంపద యోజన ద్వారా మత్స్యకారుల అభ్యున్న తికి చేపట్టిన కార్యక్రమాలపై, మరియు ఆక్వా జోనేషన్ కార్యక లాపాలపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మత్స్య కారులకు మెరుగైన జీవ నోపాధి అవకాశాల కోసం సుస్థిరమైన చర్యలు తీసు కోవాలన్నారు మత్సకారులకు మెరుగైన జీవనోపాధి, భద్రత కల్పించే దిశగా కమిటీ ప్రోత్సా హాన్ని అందిం చాలన్నారు సముద్రంలో వేటకు వెళ్లే బోట్ కు ట్రాన్స్ పాండర్స్ బిగిస్తే చేపలు ఎక్కడ ఉన్నదీ, తుపానుల తీవ్రత, అకాల వర్గాలు తెలుస్తాయని, భవిష్యత్ తరాలకు ఈ సంప్రదాయాన్ని అందించేలా పాటుపడాలన్నారు ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన ద్వారా 63 ట్రాన్స్ పాండర్స్, ఒక ఇన్సులేటెడ్ వాహనం, రీసైకిల్ వెంటిలే టర్ ఆక్వా కల్చర్ సిస్టం రెండు, ప్రతి పాదనలకు సభ్యుల అనుమ తితో ఆమోదం తెలిపారు. తక్కువ నీటి వినియోగంతో గరిష్ట స్థాయిలో మత్స్య సంపద తీసుకొచ్చిన దిశగా చర్యలు వేగవంతం చేయాలన్నారు. జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధన ఉల్లంగించిన ఆక్వా రైతులకు అందరూ పేదవారిని ఆలోచించి జరిమానా విధిం చాలని కమిటీ సభ్యులు సూచించగా మరల చెరువులను పునరుద్ధరిస్తే మాత్రం క్రిమినల్ కేసులు బనా యిస్తామని ఆమె స్పష్టం చేశారు. సముద్ర తీరానికి 200 కి మీటర్లు పరిధిలో ఉన్న చెరువులన్నిటిని సి ఆర్ జెడ్ నిబంధనలు మేరకు తప్పని సరిగా తొలగించాలని 200 నుండి 500 మీటర్ల మధ్య ఉన్న చెరువుల జిరాయితీ భూములకు మాత్రం ఏప్రిల్ 20 లోగా అనుమతులు తెచ్చు కుంటే వాటిని కొనసా గించడం జరుగుతుంద న్నారు. తుమ్మలపల్లి ఆక్వా చెరువుల సమస్యలపై కమిటీ సభ్యు లతో ఆమె చర్చించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు మత్స్యశాఖ జిల్లా అధికారి ఎన్ శ్రీనివాస రావు ఎల్డీఎం కేశవ వర్మ, జిల్లా పరిశ్రమల కేంద్రం సహాయ సంచాలకులు శివరాం ప్రసాద్, జల వనరుల శాఖ ఈఈ డి శ్రీనివాసరావు కమిటీ సభ్యులు మత్స్యకార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో అందిన వినతులను
# నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**

**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశిం చారు. ప్రజా సమస్యల పరిష్కార నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (పీజీఆర్ఎస్) సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకా నంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్..జాయింట్ జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా, జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ. సత్యనారాయణ ఐఎస్ఈజెడ్ ఎస్డీసీ కెవీ.రామలక్ష్మి, సీపీవో పీ.త్రినాథ్, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసరావు ఇతర అధికా రులతో కలిసి హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్ర మైన, సంతృప్తికరమైన పరిష్కారాలు అందించాలని అధికారులను ఆదేశించారు. రెవిన్యూ, పింఛన్ల, బియ్యం కార్డు మంజూరు,



ఉద్యోగ ఉపాధి అవకాశాలు, టిడ్కో గృహాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలిగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, సదరం సర్టిఫికేట్ మంజూరు వంటి అంశాలకు చెందిన మొత్తం 482 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ కార్యక్రమంలో అందిన వినతులను నాణ్యతతో సకాలంలో పరిష్కరించాలన్నారు. వివిధ శాఖల్లో నమోదైన అర్జీలను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుని సమస్యకు తగిన పరిష్కారంచూపాలని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందన అర్జీ పరిష్కార వేదికలో 335 అర్జీలు స్వీకరించిన కలెక్టర్

**అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** సోమవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి భవన్ నందు నిర్వహించిన ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక మీ కోసం కార్యక్ర మంలో జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ జాయింట్ కలెక్టర్ నిశాంతి డిఆర్ఓ రాజకుమారి జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి మధుసూదన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తిలు అర్జీదారుల నుండి సుమారుగా 335 అర్జీలను స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యం త ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి వివిధ స్థాయిలలో పర్యవేక్షిస్తోందని ఆ దిశగా నూటికి నూరు శాతం నాణ్యమైన పరిష్కార మార్గాలు చూపుతూ వ్యవస్థ పనితీరు పట్ల అర్జీదా రులలో నమ్మకాన్ని పెంపొందించాలన్నారు ప్రతి అర్జీని క్షేత్రస్థాయిలో అర్జీదారునితో క్షుణ్ణంగా విచారించి తదుపరి తగు పరిష్కార మార్గాలు సకా లంలో చూపాలని సూచిం చారు. గడువు దాటిన అర్జీలు లేకుండా అప్ర మత్తంగా అర్జీలను ఎవరి స్థాయిలో వారు పరి ష్కారానికి చర్యలు గైకొనాలని ఆదేశించారు మండల స్థాయిలోని సమస్యలను మండల స్థాయి టీఆర్ఎస్ కార్యక్రమం మాత్రమే సమర్పించి జిల్లా స్థాయి సమస్యలను మాత్రమే జిల్లా కేంద్రానికి పరిష్కా రం నిమిత్తం తీసుకుని రావాలని సూచించారు అర్జీల పరిష్కారంలో



నాణ్యతకు పెద్దపీట వేస్తూ అదే అంశంపై మరల ఫిర్యాదు నమోదు కాకుండా మెలకువలు పాటించాలన్నారు. దివ్యాంగుల వద్దకు స్వయంగా వెళ్లి వారి వినతులను సావధానంగా విని తగు పరిష్కార మార్గాలు వైద్యులు అధికారుల ద్వారా చూపారు ఈ కార్యక్రమంలో సిపిఓ వెంకటేశ్వర్లు ఆర్డబ్ల్యూఎస్ ఎస్. ఇ కృష్ణారెడ్డి పంచాయతీ రాజ్ ఎస్. ఇ రామకృ ష్ణారెడ్డి, డి సి హెచ్ ఎస్ కార్తీక్, డి ఎం అండ్ హెచ్ ఓ, దుర్గారా వు దొర, మత్స్యశాఖ జేడీ ఎన్ శ్రీనివాసరావు, డిఐపి ఆర్ఓ కె లక్ష్మీనారాయణ, ట్రాన్స్కో ఎస్ ఇ ఎస్ రాజబాబు వివిధ శాఖల కు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు

## రూ.24,96,000తో శంఖవరం మండల బడ్జెట్ ఆమోదం !

**- మిగులు బడ్జెట్ రూ. 64,000 మాత్రమే - బడ్జెట్ ప్రతులను చదివిన ఎంపీడీవో శర్మ**




**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** 2025-2026 ఆర్థిక సంవత్సరానికి శంఖవరం మండలం ప్రజా పరిషత్తుకు రూ. 24,96,000 ఆదాయం వస్తుందని భావిస్తూ వార్షిక అంచనా బడ్జెటును మండల పరిషత్తు పాలకవర్గం ఏకగ్రీవంగా ఆమోదిం చింది. 15.01.1987 న ప్రారంభమైన ఈ మండల ప్రజా పరిషత్తుకు ఇది 37 వ వార్షిక బడ్జెట్. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని మండల కేంద్రమైన శంఖవరంలోని మండల ప్రజా పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో మండలాధీశు డు పర్వత గుభ్యరాజు (రాజబాబు) అధ్యక్షతన బడ్జెటు సమావే శాన్ని సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు నిర్వహించారు. 2024-2025 ఏడాది వార్షిక ఆదాయం, వ్యయాలు, నిల్వ, సవరణ బడ్జెట్ నివేదికను, అలాగే 2025-2026 ఆర్థిక సంవ త్సరపు అంచనా ఆదాయం, వ్యయం, మిగులు నిధుల ప్రతిపాదిత బడ్జెటు పూర్తి పాఠాన్ని ఎంపీడీఓ. ఎస్.ఎస్.శర్మ సభకు చదివి వినిపించారు. 2025-2026 ఆర్థిక సంవత్సరానికి మండల ప్రజా పరిషత్తునకు వచ్చే ఆదాయ వనరులు సాధారణ నిధులుగా స్టాంపుల అమ్మకం సుంకం పద్దు నుంచి రూ. 20,00,000, ప్రభుత్వ నుంచి రూ. 8 తలసరి నిధుల పద్దు నుంచి రూ. 4,56,200, సీనరేజీ సుంకం విధింపు పద్దు నుంచి రూ. 1,03,800, మొత్తం రూ. 25,60,000. రెండున్నర శాతం వర్కింగ్ బ్యాలెన్స్ తగ్గింపు నిధులుగా రూ. 64,000లు పోనూ మొత్తం రూ. 24,96,000 ఆంచనా ఆదాయం వస్తుందని బడ్జెట్ రూపకల్పన చేశారు. ఈ నిధులు మొత్తం నుంచి 23 శాతం పనులకు రూ. 5,74,100, అలాగే 15 శాతం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధికి రూ. 4,53,400, అలాగే 6 శాతం షెడ్యూల్డ్ తెగల అభివృద్ధికి రూ. 1,49,800, దాంతోబాటే 15 శాతం స్త్రీ శిశు సంక్షేమం, అభివృద్ధికి రూ. 3,74,400, అలాగే 12 శాతం అత్యవసర మంచినీటి సౌకర్యం కల్పనకు రూ. 2,99,500, అలాగే 15 శాతం కార్యాలయ నిర్వాహణకు రూ. 3,74,400, అదే విధంగా 4 శాతం అత్యవసర కంటింజెంటుకు రూ. 99, 800, చివరిగా 10 శాతం విద్య, వైద్యం, వ్యవసాయం. పశు గణాభివృద్ధికి రూ.2,49,600 ల చొప్పున నిధులను కేటాయిం చారు. 2025-26 సంవత్సరపు బడ్జెట్ అన్ని పద్దుల ఆదాయం రూ. 21,69,42,000 గానూ ఆలాగే అన్ని పద్దులు అంచనా వ్యయం రూ. 21,68,78,000 గా చూపుతూ మిగులు బడ్జెట్ రూ. 66,400 లతో బడ్జెట్టును ఖరారు చేశారు. ఈ నిధుల నుంచి 23 శాతం పనుల పద్దు కింద 2024-25 సంవత్సరం సవరణ బడ్జెట్లో రూ. 5,51,600లు, 2025-26 సంవత్సరం బడ్జెట్ అంచనాలో రూ. 5,74,100 ఆదాయంగా చూపారు. ఈ ఆదా యంతో మండల ప్రజా పరిషత్తు పరిధి గ్రామాల్లో పాఠశాల భవ నాలు, రోడ్లు, వివిధ ప్రభుత్వ కార్యాలయాల భవనాల మరమ్మత్తులు, అభివృద్ధికి వినియోగిస్తారు. 15 శాతం షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి పద్దు కింద 2024-25 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 3,59,800/-లు 2025-26 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ. 3,74,400 ఆదాయంగా చూపారు. ఈ ప్రతిపాదిత ఆదాయంలో 1/3 వంతు షెడ్యూల్ కులాల సహకార సంస్థకు చెల్లించి, మిగిలిన 2/3 వంతు మండలంలోని షెడ్యూల్ కులాల అభివృద్ధికి వినియోగిస్తారు. 6 శాతం షెడ్యుల్డ్ తెగల అభివృద్ధి పద్దులో 2024-25 సంవత్సర సవరణ బడ్జెట్లో రూ. 1,43,900, అలాగే 2025-26 సంవత్సర బడ్జెట్ అంచనాలో రూ. 1,49,800 ఆదాయంగా చూపారు. 2024-2025 ఏడాది సవరణ బడ్జెట్, 2025-2026 ఏడాది బడ్జెట్ చూపిన ఆదాయాలు కేవలం వస్తాయని అంచనాతో మాత్రమే రూపొందించినవి. వాస్తవానికి వచ్చిన నికర ఆదాయాన్ని పరిగణన లోనికి తీసుకొని ప్రభుత్వ ఉత్తర్వులను అనుసరించి వ్యయం చేస్తారు.



## సోమవారం పూర్తిగా పిజిఆర్ఎస్ అంశాలపై దృష్టి పెట్టాలి

### - ఎంపిడిఓ కృష్ణమోహన్

**అల్లవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ముఖ్య మంత్రి కార్యాలయం సూచనలు మేరకు సోమవారం ప్రజా ఫిర్యాదుల పరిష్కారంపై అందరు అధికారులు, సిబ్బంది దృష్టి సారించా లన్నారు. ఎంపిడిఓ బి.కృష్ణమోహన్ మాట్లాడుతూ సోమవారం ఫిర్యాదుల స్వీకరణ, అవకాశం ఉంటే తక్షణ పరిష్కారం, పెండింగ్‌లో ఉన్నవాటికి సబబుగా ఉండి అర్జీదారు సంతృప్తి చెందేలా పరిష్కారాలు కనుగొనడం, ఇప్పటికే పరిష్కారం అయిన వాటిపై అర్జీదారుల ఫీడ్ బ్యాక్ తీసుకోవడం వంటివి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ బి.కృష్ణమోహన్, తహసీల్దార్ ఎస్ వి నరసింహారావు ఇతర అధికారులు పాల్గొన్నారు.



## మారెమ్మ అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సత్యానందరావు

**కొత్తపేట, విశ్వం వాయిస్ న్యూస్ :** కొత్తపేట మండలం వాడపాలెంలో కొలువై ఉన్న గ్రామ దేవత మారెమ్మ అమ్మవారిని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో త్సమా బాబు, బండారు బుల్లితాత, గణిశెట్టి పుల్లయ్యనాయుడు, బండారు వీరరాఘవులు, బండారు రాజేష్, చిక్కట్ల అబ్బు, బండారు మధు, బండారు శివరామకృష్ణ, మహిపాల అయ్యప్ప, వరగానా రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.


విశ్వం వాయిస్
తెలుగు దినపత్రిక VISWAMVOICE TELUGU DAILY

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎడిషన్

మంగళవారం 25/ మార్చి/2025
www.viswamvoice.com






## ఎమ్మార్పీఎస్ విజయోజత్సవ సంబరాలు

### జగన్ మాదిగలకు అన్యాయం చేసారు - ధూళి జయరాజు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణకు ఏకగ్రీవంగా ఆమోదం తెలుపుతూ తీసుకున్న నిర్ణయంతో రాయవరంలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున జిల్లా కమిటీ సభ్యులు లంక చందు అధ్యక్షతన విజయోత్సవ సభను నిర్వహించారు, తొలుత రాజ్యాంగ నిర్మాత డా!! బి.ఆర్ అంబేద్కర్, మాజీ ఉప ప్రధాని బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,పద్మశ్రీ మందా కృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి, ఎమ్మార్పీఎస్ పోరాటం లో ప్రాణాలర్పించిన అమరవీరులు చిత్రపటాలను ప్రదర్శించి గౌరవించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ధూళి జయరాజు మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణ కోసం కమిటీ వేసి మాదిగ జాతికి మేలు చేయాలని చూశారని ద్వజమెత్తారు. కాగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రం ఎమ్మార్పీఎస్ ఉద్యమం ప్రారంభమైన నాట నుండి ఈరోజు వర్గీకరణను అమలు జరిగేవరకు ముందుండి ఎన్ని కలలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నారని, ఈ విషయంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకరించారని ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చందమళ్ళ రామ కృష్ణ, ఎంఈఎఫ్ సభ్యులు కటకం అబ్బులు, మాదిగ సామాజిక వర్గ పెద్దలు మందపల్లి నగేష్, చంద్రమళ్ళ యాకోబు, పెదపాటి శాంతరాజు,మందపల్లి కొండల రావు, ఎమ్మార్పీఎస్ గ్రామ , మండల కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

## రాయవరం మండలంలో క్షయ వ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమాలు

### - అవును మేము టీ.బీ ని అంతం చేయగలము అనే నినాదంతో ప్రచారం



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన రాయవరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రమ్యశ్రీ ఆధ్వర్యంలో క్షయ వ్యాధి నివారణ కొరకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు," అవును మేము టీ.బీ ని అంతం చేయగలం"అనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు, శ్వాస కోస వ్యాధులు, క్షయ వ్యాధి లక్షణాలను గూర్చి రాయవరం మండల ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న రైస్‌మిల్లులు, ఇటుక బట్టీలను సందర్శించి కార్మికులకు అవగాహన కల్పించారు, గత సంవత్సరం జనవరి నుండి డిసెంబర్ వరకు రాయవరం ఆరోగ్య కేంద్రం పరిధిలో 32 మంది టీ.బీ వ్యాధి బారినపడగా క్రమంగా మందులు వాడడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం పొందారని ప్రస్తుతం 11 మందికి వైద్యం అందిస్తున్నామని టీ.బి డివిజనల్ సూపర్వైజర్ లీలావతి తెలిపారు, రెండు వారాలకు మించి దగ్గు, దగ్గినప్పుడు కళ్లె, రక్తం పడడం, రాత్రిపూట జ్వరం, చాతిలో నొప్పి, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం ఈ లక్షణాలు ఉన్నవారు దగ్గరలోని ఆరోగ్య కేంద్రాల్లో టీ.బీ పరీక్ష చేయించుకోవాలని సూచించారు కార్యక్రమంలో సి.హెచ్.ఓ సి.హెచ్ వాణి కుమారి, హెచ్.ఇ ఎ.సరోజినీ, హెచ్.ఎస్ జె.శంకర్, ఎస్.ఎన్ మణిమ్మ, ఫార్మసిస్ట్ దేవి, ఎల్.టి రాజశేఖర్, ఎం.పి.హెచ్.ఎ.ఎమ్ ఇమ్మానుయేల్, ఎం.ఎల్.హెచ్.పీ లు, సి.హెచ్.వోలు, ఏ.ఎన్.ఎంలు, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు

## ర్యాలీ పరిసర గ్రామ ముస్లిం సోదరులకు ప్రతీక ఇఫ్తార్



**కొత్తపేట, ఆత్రేయపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం ర్యాలి గ్రామంలోని శ్యామ్ జాదూగర్ మెగా మ్యాజిక్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో గత 25 సంవత్సరాలుగా ప్రపంచ శాంతి కొరకు నిరసిస్తున్న ఇఫ్తార్ విందును స్థానిక అనూస్ హోంలో రావులపాలెం ఆర్కే హోటల్స్ సౌజన్యంతో ర్యాలి పరిసర గ్రామ ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. ఈ కార్యక్రమంలో షేక్ వలియా బిలాల్ మస్జీద్ గౌరవ అధ్యక్షులు మహమూద్ షరీఫ్, జమాత్ ఏ ఇస్లామి హింద్ సెక్రటరీ సమీర్,గౌస్, బాబ్జి,ఆదాము,తాసు ఇస్మాయిల్,మ్యాజిక్ ఫ్యామిలీ సభ్యులు పాల్గొన్నారు.

## నారాయణరెడ్డి పి.వి.ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. సోమవారం మంత్రి సుభాష్ ఆధ్వర్యంలో మండపేట నారాయణ రెడ్డి పి.వి.ఆర్ ఆసుపత్రి సౌజన్యంతో రామ చంద్రపురంలోని కాపు కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. అనంత రం మంత్రి సుభాష్ స్వయంగా బీపీ,ఈసీజీ, టు.డి.ఎకో పరీక్షలు చేయించుకుని ఉచిత మెడికల్ క్యాంపు ఏర్పాటు చేసిన వైద్యులు డాక్టర్ ప్రసాద్,డాక్టర్ మాధురి, బుంగ చిట్టిబాబు,మెడికల్ టీంను ప్రత్యేకంగా అభినందించారు. పేద ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలని మండపేట నారాయణరెడ్డి పి.వి.ఆర్ హాస్పిటల్ వారిని కోరగా ఉచిత వైద్య శిబిరం ఏర్పా టు చేశారని తెలిపారు. కోవిడ్ మహమ్మారి తర్వాత ప్రజల్లో ఎక్కువ ఆందోళన, మానసిక ఒత్తిళ్లు పెరుగాయ న్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో బిపి,షుగర్,థైరాయిడ్, గర్భిణీ స్త్రీలకు,గొంతులో కాయలు,ఎముకలు, గుండె సమస్యలు,స్త్రీల సమస్యలుకు సంబంధించి వైద్యులు పరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ మాధురి, బుంగ చిట్టిబాబు, పి.వి.ఆర్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొని వైద్య సేవలు అందించారు. రామచంద్రపురం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసిన వైద్య బృందాన్ని సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం ప్రత్యేకంగా అభినందించారు.

## వరద సహాయక కిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే సత్యానందరావు



**రావులపాలెం, విశ్వం వాయిస్ న్యూస్ :** పీపుల్స్ యాక్షన్ ఫర్ రూరల్ ఎవేకింగ్ (పారా) సంస్థ ఆధ్వర్యంలో సమకూర్చిన వరద సహాయక కిట్లను వరద ప్రభావిత ప్రాంతాల సచివాలయాలకు కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. వరద ముంపు సమయంలో అత్యవసర పరిస్థితులలో ఈ కిట్ల ద్వారా సహాయక చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వరదల సమయంలో ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ఈ కిట్లను వినియోగించుకునేలా ఏర్పాటు చేసిన పారా సంస్థను ఎమ్మెల్యే సత్యానందరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో గుత్తుల రాంబాబు, ధరణాల రామకృష్ణ, మైగపుల గురవయ్య మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కీటక జనిత వ్యాధులు వ్యాపించకుండా చర్యలు తీసుకోవాలి

- వెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్, ఫ్రైడే డ్రై డే యాప్‌లను వినియోగించాలి
- ఆరోగ్య కేంద్ర సిబ్బందికి సూచనలు



**రాయవరం, విశ్వం వాయిస్ న్యూస్ :** మండల కేంద్రమైన రాయవరంలో ఆరోగ్య కేంద్రాన్ని మండపేట సబ్ యూనిట్ ఆఫీసర్ ఎన్.వి సత్యనారాయణ సందర్శించారు కీటక జనిత వ్యాధులు అనగా డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, నివారణ చర్యలు చేపట్టాలని ఆరోగ్య కేంద్ర సిబ్బందికి సూచించారు, వెక్టార్ కంట్రోల్ హైజిన్ యాప్, ఫ్రైడే డ్రై డే యాప్ లలో సెంట్ పెర్సెంట్ అయ్యేలా, దోమలు పెరిగిపోకుండా మురికివాడలను గుర్తించి ఎబ్బేట్ మందు ను స్ప్రే (పిచికారి) చేయించాలని, ఫాగింగ్ మిషన్ ద్వారా పొగ పెట్టించాలని సూచించారు, కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్స్ డా!! రమ్యశ్రీ, డా!! అనిరుద్, ఎం.పి.హెచ్.ఎస్. జె.శంకర్, ఎం.పి.హెచ్.ఎ. టి.ఇమ్మాని యేల్, ఎల్.టి. రాజశేఖర్ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకు నిరు అందిస్తాం



**రామచంద్రపురం నియోజకవర్గం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురం నియోజకవర్గంలో ప్రతి ఎకరాకి సాగునీరు అందించేలా అధికారులు డిస్ట్రిబ్యూటరీ కమిటీలు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. సోమవారం రామచంద్రపురం పట్టణంలోని లయన్స్ క్లబ్ కళ్యాణ మండపంలో ఇరిగేషన్,డ్రైన్స్ అధికారులు, డిస్ట్రిబ్యూటరీ కమిటీలు, రైతులతో మంత్రి సమావేశమై రామచంద్రపురం నియోజకవర్గంలో సాగునీటి ఎద్దడి తలెత్తకుండా తీసుకోవలసిన చర్యలపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రస్తుతం పంట పొలాలు ఈనిక దశలో ఉన్నాయని, సాగునీటి ఎద్దడి తలెత్తకుండా ప్రతి ఎకరానికి సాగునీరు అందించేలా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఈ ఈ రామకృష్ణ,డ్రైన్స్ డీ ఈ పోచరావు, డిస్ట్రిబ్యూటరీ కమిటీ కాజులూరు, రామచంద్రపురం,ఎర్ర పోతవరం,కోటిపల్లి అధ్యక్షులు ఎల్ కృష్ణ చైతన్య,ఎం సత్యనారాయణ రెడ్డి,ఎన్ సుబ్రహ్మణ్యేశ్వరరావు , విజయరామరాజు అధికారులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కేబినెట్ ఆమోదంపై అంబాజీపేటలో నిరసన



**అంబాజీపేట, విశ్వం వాయిస్ న్యూస్:** అంబాజీపేట మండల మాలమహానాడు ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ కేబినెట్ ఆమోదంపై అంబాజీపేటలో నిరసన కార్యక్రమం సోమవారం నిర్వహించారు . మండల మాల మహానాడు అధ్యక్షులు నాగవరపు నాగరాజు ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో అంబాజీపేట బస్టాండ్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుండి నేరుగా స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన గ్రీవెన్స్ లో, తాసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు దళిత నాయకులు మాట్లాడుతూ యాస్ సి వర్గీకరణను కేబినెట్ అమోదించడం టిడిపి ప్రభుత్వాన్ని తగదని ఇది మాలలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది అని కుల గణన జరగకుండా ఎస్సీ వర్గీకరణ చేయడం ఇది ముమ్మాటికీ రాజకీయ కుట్ర అని తెలిపారు. ఈ కార్యక్రమంలో పుల్లేటికురు సర్పంచ్ జల్లి బాలరాజు, నెల్లి వెంకటరమణ, మైలే ఆనందరావు, గోసంగి సత్యనారాయణ, ముత్తబత్తుల ప్రశాంత్, బీర సురేష్, గోసంగి కుమారస్వామి, జయబాబు, కోట విజయరాజు,చింతపల్లి వెంకటేశ్వరావు, కోట బాలకృష్ణ, కుసుమ శ్రీను,కోట గోపి, నక్కా భాస్కర్, సిద్ధబతుల శీను, గోగు మురళి, కుసుమ రమేష్, సరెల దుర్గపండు , వెన్నపు రాంబాబు, అంబటి శ్రీనివాస్, పులిదిండి పండు, మట్ట వెంకటేశ్వరరావు , కుసుమ శ్రీనివాస్ , కుసుమా ఆనందరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెవెన్యూ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలలో విన్నర్‌గా కలెక్టరేట్ బృందం



**అమలాపురం జిల్లా ప్రతినిధి, విశ్వం వాయిస్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రెవెన్యూ క్రికెట్ ప్రీమియర్ లీగ్ పోటీలలో కలెక్టరేట్ బృందం విన్నర్‌గా నిలవగా స్థానిక అమలాపురం డివిజన్ బృందం రన్నర్గా ఎంపికైందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్‌కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ డిఆర్ఓ బిఎల్ అండ్ రాజ కుమారి కలెక్టరేట్ పరిపా లనాధికారి కడలి కాశీ విశ్వేశ్వర రావులు పర్యవేక్షణ లో క్రీడలు ఉత్సాహ పరితంగా స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియం నందు మూడు రోజులపాటు నిర్వ హిం చారన్నారు. విన్నర్స్ రన్నర్స్ బృందాలకు షీల్డ్‌లను జిల్లా కలెక్టర్ జిల్లాజాయింట్ కలెక్టర్ టి.నిషాతి బహుకరించారు ఈయొక్క క్రీడలకు వ్యాఖ్యాతగా ఎస్పీ భరత్ వ్యవహరించారన్నారు రెవెన్యూ ఉద్యోగులు రెట్టిం చిన ఉత్సాహంతో క్రికెట్ క్రీడలో పాల్గొని ప్రతిభను చాటారన్నారు. భవిష్య త్తులో మరింత పోటీ తత్వంతో క్రీడలలో రాణించాలని ఆయన ఆకాంక్షించారు క్రీడలు మూలంగా విధి నిర్వహణలో ఉన్న మానసిక ఒత్తిడిని అధిగమించి మానసిక ఉల్లాసాన్ని పొందడం జరుగుతుం దన్నారు అదేవిధంగా క్రీడల పట్ల ఉన్న ఆసక్తిని చాటు కోవడానికి చక్కటి వేదికను ఏర్పాటు చేయ డం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో గెలుపు ఓటములు సహజ మని ఓటమి గెలుపుకు నాంద న్నారు కలెక్టరేట్ బృందానికి కెప్టెన్‌గా కలెక్టరేట్ ఉద్యోగి కిషోర్ వ్యవహ రించగా అమలాపురం డివిజన్ బృందంకు కెప్టెన్‌గా శివ వ్యవహరిం చారన్నారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్‌గా కిరణ్ వ్యవ హరించగా బెస్ట్ బౌలర్ గా కృపా పాల్ గుర్తింపు పొందారన్నారు విన్నర్స్ బృందంలో కిరణ్ శేషు సుధీర్ కుమార్‌లు, రన్నర్స్ బృందంలో శివ యాకూబ్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుడికి చిట్టూరి ఓదార్పు

### - కొనగళ్ళను పరామర్శించిన చిట్టూరి రవీంద్ర



**మండపేట టౌన్, విశ్వం వాయిస్ న్యూస్ :** ఇటీవల తన భార్యను కోల్పోయి బాధపడుతున్న మండపేట నియోజకవర్గం వైసీపీ సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు కొనగళ్ళ భాస్కరరావును పరామర్శించిన మాజీ పార్లమెంట్ మరియు శాసన సభ్యులు చిట్టూరి రవీంద్ర. స్థానిక గొల్లపుంతలో ఆయన నివాసానికి వెళ్లి సూర్యప్రభ చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. సూర్యప్రభ రెండు నేత్రాలను దానం చేయడానికి అంగీకరించి ఇద్దరు జీవితాలకు వెలుగులు నింపిన భర్త భాస్కరరావు, కుమారుడు రాజేష్, కుమార్తె చంద్రికల మంచి మనస్సులను అభినందించారు. భాస్కరరావు కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాపం తెలియజేసారు. ఈ పరామర్శలో కట్టుమేని వీర్రాజు, మొటిపల్లి వెంకటేశ్వరరావులు సంతాపం తెలిపారు.

## చలివేంద్రాన్ని ప్రారంభించిన అదనపు జిల్లా జడ్జి



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్ :** రామచంద్రపురంలో స్థానిక కోర్టుల ప్రాంగణంలో ఆవరణలో సోమవారం 13వ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి ఎం.శంకర్రావు చలివేంద్రాన్ని ప్రారంభించారు. వేసవి ఎండలు తీవ్రమవుతున్న తరుణంలో ఈ చలివేంద్రం ప్రజలందరికీ ఎంతగానో ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. జిల్లా కోర్టు తో పాటు సీనియర్, జూనియర్, మేజిస్ట్రేట్ కోర్టులు, తహశీల్దార్ కార్యాలయం, ఎస్.టి.ఒ. ఆఫీసు, పోలీసుస్టేషన్ వంటి కార్యాలయాలకు వచ్చే వారందరి దాహార్తిని తీర్చేందుకు ఈ చలివేంద్రం స్థానిక బార్ అసోసియేషన్ సౌజన్యంతో ఏర్పాటు చేసామన్నారు. తొలిరోజు న్యాయమూర్తులు, న్యాయవాదులు, కక్షిదారులు, సుమారు 500ల మందికి న్యాయమూర్తులు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కె. వెంకటేశ్వరరావు జూనియర్ సివిల్ జడ్జి నిజాం శారద అడిష నల్ జూనియర్ సివిల్ జడ్జి వి.నాగేశ్వరరావు నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్య దర్శులు పిల్లి మురళీమోహన్ వెంకటరమణ సాయిప్రసాద్ వాడ్రేవు, సంయుక్త కార్యదర్శి చిన్నం వీర్రెడ్డి,జూనియర్ల ప్రతినిధి పిల్లా ప్రృధ్వీ, సీనియర్ జూనియర్ మహిళా న్యాయవాదులు తదితరులు పాల్గొన్నారు.

## పి.మల్లవరంలో పంచాయితీ నిధులతో సిసి రోడ్ నిర్మాణం



**- రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన సర్పంచ్ పంపన రామకృష్ణ**

**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** తాళ్లరేవు మండలం పి మల్లవరం పంచాయతీ పరిధిలో పంచాయతీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణం పనులు పి మల్లవరం పంచాయతీ సర్పంచ్ పంపన రామకృష్ణ ఆధ్వర్యంలో పనులు ప్రారంభించారు. పి మల్లవరం గ్రామంలో పంచాయితీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణము శంకుస్థాపన కార్యక్రమములో గ్రామ సర్పంచ్ పంపన రామకృష్ణ, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు ధూళి పూడి నాగేంద్ర ప్రసాద్, మాజీ మార్కెటింగ్ చైర్మన్ ఉంగరాల వెంకటేశ్వరరావు, వార్డు మెంబర్ ధూళిపూడి లోవ లక్ష్మి మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సబ్ జైలు నుంచి తప్పించుకున్న ఖైదీని పట్టుకున్న పోలీసులు



**- ఖైదీని పట్టుకున్న కానిస్టేబుల్ అభినందించిన యానాం ఎస్సై**

**యానాం, విశ్వం వాయిస్ న్యూస్:** కేంద్రపాలిత ప్రాంతమైన యానాం సబ్ జైలు నుంచి శనివారం ఒక ఖైదీ తప్పించుకుని పారిపోగా యానాం పోలీసుల సెర్చ్ ఆపరేషన్ లో ఎట్టకేలకు ఆఖైదీని యానాం పోలీసులు ఏసుబాబు, గణేష్, సురేష్‌లు పట్టుకుని యానంలోని సబ్ జైలుకు తీసుకు వచ్చారు. ఇంత చాకచక్యంగా వ్యవహరించి పరారైన ఖైదీని పట్టుకున్న ముగ్గురు పోలీసులను యానం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మరియు సర్కిల్ ఇన్స్పెక్టర్ షణ్ముఖం యానం సబ్ జైలు అధికారులు పట్టుకున్న పోలీసులను అభినందించారు. సీఐ షణ్ముఖ మాట్లాడుతూ మరింత నిహాపించాలని జైలు అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో విశ్రాంత సీఐ గూటం శివ గణేష్, సబ్ జైలు అధికారులు ఉన్నారు.



## ద్విచక్ర వాహనాల దొంగ అరెస్టు

**18 మోటర్ సైకిల్ స్వాధీనం**



**కాకినాడ రూరల్, విశ్వం వాయిస్ న్యూస్:** సుమారు ఆరు లక్షల రూపాయలు విలువచేసే మోటార్ సైకిల్‌ను తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల వై జంక్షన్ వద్ద మోటార్ సైకిల్ వెహికల్ చెకింగ్ లో భాగంగా యు కొత్త పల్లి కి చెందిన లారీ డ్రైవర్ బొండపల్లి ఏసు కుమార్ ని అరెస్ట్ చేసినట్లు ట్రైన్ ఎ.ఎస్.పి సుస్మిత, రూరల్ సిఐ చైతన్ కృష్ణ లు తెలిపారు. కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటుచేసిన పాత్రికే సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా ఎస్పీ బిందు మాధవ్, డి.ఎస్.పి పార్టీ దేవరాజ్ మనిష్ ల ఆదేశాలతో బైక్ చెకింగ్ నేపథ్యంలో తిమ్మాపూర్ వై జంక్షన్ వద్ద నిందుతున్నారు చేయడం జరిగిందని తెలిపారు. చెడు అలవాట్లకు బానిసై చెడు వ్యసనాలకు కావలసిన డబ్బులు అవసరమై ఇలాంటి దొంగతనాలకు పాల్పడుతున్నారని తెలిపారు. నిందితులు మోటార్ సైకిల్ దొంగతనాలతో పాటు ఇంటి దొంగతనాలు కూడా చేశారని కేసు కూడా నమోదు చేయడం జరిగిందని తెలిపారు. 18 మోటార్ సైకిళ్ళు మరియు బొమ్మూరు పోలీస్ స్టేషన్ పరిధిలో గల దివాన్ చెరువు నందు దొంగతనం చేసిన రెండు బంగారు ఉంగరాలు మరియు ఒక బంగారు చైను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సైలు ఎస్సై ఆర్వీఎన్ మూర్తి, రవీంద్రబాబు, హెడ్ కానిస్టేబుల్ చిన్న, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# టిబి నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేద్దాం..

**- జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పిలుపు**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** క్షయరహిత జిల్లాగా మార్చేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా పిలుపునిచ్చారు. సోమవారం ప్రపంచ టీబీ దినోత్సవం సందర్భంగా కాకినాడ వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లో నిర్వహించిన అవగాహన ర్యాలీని జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా జెండా ఊపి ప్రారంభించారు. కలెక్టరేట్ నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీ జేడీప్ జంక్షన్ మీదుగా జ్యోతిబాపూలే విగ్రహం వరకు ర్యాలీ కొనసాగించారు. ఈ సందర్భంగా జేసీ రాహుల్ మీనా మాట్లాడుతూ టిబిని అంతం చేయగలం అన్న నినాదంతో ఈ నెల ఈ రోజు ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగా టిబి వ్యాధిపై అవగాహన కల్పించేందుకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహిస్తున్నమని చెప్పారు. 2025 నాటికి టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించే లక్ష్యంతో పని చేయడం జరుగుతోందని ఆయన తెలిపారు. జిల్లాలో టిబి వ్యాధి నిర్మూలకు వివిధ చర్యలను చేపట్టామనన్నారు. క్షయ అన్నది అంటువ్యాధి అని, అనుమానిత లక్షణాలు ఉన్నవారు వెంటనే ఖల్లె పరీక్ష చేసుకొని వ్యాధిని నిర్ధారించుకోవాలని సూచించారు. రెండు వారాలకు మించిన దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం, బరువు తగ్గడం, చాతిలో నొప్పి, కఫంలో రక్తపు జీరలు, రాత్రిపూట చెమట పట్టడం, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది, అలసటగా ఉండటం, మెడవద్ద వాపు తదితర లక్షణాలు ఉంటే టిబి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. డిసెంబరు 7న ప్రారంభించిన 100 రోజుల టిబి కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున ప్రచార కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు, నిర్ధారణా కార్యక్రమాన్ని కూడా నిర్వహించామని, టిబి వ్యాధి సోకేందుకు ఎక్కువగా అవకాశం ఉన్న 60 ఏళ్లు దాటిన వారిని గుర్తించి, వారికి బిసిజి టీకాలను వేయడం జరుగుతుందని జేసీ రాహుల్ మీనా తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.జె.నరసింహ నాయక్ మాట్లాడుతూ, టిబి రోగులు వ్యాధినుంచి వేగంగా బయటపడాలంటే వ్యక్తిగత కృషితోపాటు, సామాజికంగా నైతిక సహకారం కూడా అవసరం అన్నారు. వైద్యులు సూచించిన మేరకు మందులు వాడుతూ, తగిన జాగ్రత్తలను తీసుకొంటే ఆరు నెలల్లోనే టిబిని నయం చేయ వచ్చునని చెప్పారు. టిబి వ్యాధుగ్రస్తులకు పోషకాహారం, ఇతర సహాయ సహాకారాలను అందించేందుకు నిక్షయ మిత్రలు కృషి చేయాలని కోరారు. ఒక్కో వ్యాధిగ్రస్తుడికి నెలకు రూ.700 ఇవ్వడం ద్వారా నిక్షయ మిత్రలుగా మారవచ్చునని చెప్పారు. ఎన్‌పిఐ కార్యక్రమంలో భాగంగా క్షయ రోగులకు రూ.1000 చొప్పున ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. టిబి వ్యాధిని నయం చేసేందుకు అవసరమైన అన్ని రకాల మందులు, ఆధునిక పరికరాలు జిల్లాలో అందుబాటులో ఉన్నాయని వివరించారు. కార్యక్రమంలో జిల్లా టీవీ కంట్రోల్ అధికారి డా.ఆర్.రమేష్, డా.ప్రభకర్ వివిధ ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, వివిధ నర్సింగ్ కళాశాల విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఆధునిక చికిత్సతో క్షయను పూర్తిగా నివారించవచ్చు



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** ప్రపంచవ్యాప్తంగా అత్యంత ప్రాణాంతక వ్యాధుల లో క్షయ వ్యాధి ఒకటని నేటి ఆధునిక చికిత్సతో దీనిని పూర్తిగా నివారించవచ్చని డాక్టర్ అడ్డాల సత్యనారాయణ పేర్కొన్నారు. పోషకాహార లోపం, మద్యపానం, ధూమపానం, రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్న వారికి ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉందన్నారు. జ్వరం, వణుకు, రాత్రి చెమటలు పట్టడం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, ఛాతిలో నొప్పి, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఈ వ్యాధి లక్షణాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్, కార్యదర్శి డాక్టర్ దాసరి శ్రీధర్, కోశాధి కారి పివి రాఘవరావు, ప్రసాద్ నాయుడు, ఎం.సుబ్బారావు, నాగేశ్వరరావు తదితర వాకర్స్ పాల్గొన్నారు.

## క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనల కలయికే పవిత్ర రంజాన్ మాసం

**- శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** క్రమశిక్షణ దాతృత్వం ధార్మిక చింతనలు కలయికే పవిత్ర రంజాన్ మాసం అని కాకినాడ సిటీ శాసన సభ్యులు వనమాడి కొండబాబు పేర్కొన్నారు. సోమవారం మదీనా మసీద్, కొత్తూరు నందు నిర్వహిం చిన ఇఫ్తార్ కార్యక్రమంలో శాసన సభ్యులు వనమాడి కొండబాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మసీదు కమిటీ అధ్యక్షులు షరీఫ్ కుతుబ్దిన్, అబ్దుల్ రహమాన్ ఖాన్, హాజి ఎస్.కె అహ్మద్, ఎస్కే రహీం, ఎండి ఖాన్, బాక్సర్, ఎంఏ తాజుద్దీన్, ఎం.ఏ బేగ్, ఎండి నవాబ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రైవేట్ ప్రజల భాగస్వామ్యం
# పి4తో ప్రతి ఇంటికి అభివృద్ధి ప్రతి జీవితానికి ప్రగతి

**- అత్యంత వెనుకబడ్డ కుటుంబాలను ప్రగతి వైపు నడిపించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం**
**- పేదరిక నిర్మూలన పి 4 గ్రామ సభలలో శాసనసభ్యులు వనమాడి కొండబాబు**



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** రాష్ట్రంలోని అత్యంత వెనుకబడ్డ 20% కుటుంబాలకు సహాయం చేయడానికి, ప్రోత్సహించడానికి, మరియు ప్రగతి వైపు నడిపించేందుకు పేదరిక నిర్మూలన పి 4 అమలు చేయడం జరుగుతుందని, ప్రభుత్వ - ప్రైవేట్ - ప్రజల - భాగస్వామ్యంతో సంఘాలకు సాధికారత కల్పించి, మెరుగైన భవిష్యత్తు నిర్మించడమే ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వ లక్ష్యమని శాసనసభ్యులు కొండబాబు పేర్కొన్నారు. కాకినాడలో ఉదయం సంజయనగర్ రెవెన్యూ కాలనీ నందు 4 నుండి 13 డివిజన్లు జగన్నాధపురం చర్చిస్కర్ గ్రౌండ్ నందు 14 నుండి 26 డివిజన్లు, సాయంత్రం మెక్లారిన్ స్కూల్ నందు 27 నుండి 37 డివిజన్లు, కొండయ్యపాలెం మున్సిపల్ స్కూల్ నందు 38 నుండి 46 డివిజన్లు గ్రామసభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మా తెలుగు తల్లి గీతాన్ని ఆలపించి, శాసనసభ్యులు వనమాడి కొండబాబు, శాసనమండలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖర్, కర్రి పద్మశ్రీ చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ రాష్ట్రంలోని అత్యంత వెనుకబడ్డ 20% కుటుంబాలకు సహాయం చేయడానికి, ప్రోత్సహించడానికి, మరియు ప్రగతి వైపు నడిపించేందుకు రూపొందించబడినదే పి 4 అని, వెనుకబడిన కుటుంబాలను ప్రత్యక్షంగా వారికి మార్గదర్శకత్వం, ఆర్థిక సహాయం, మరియు ఉద్యోగ అవకాశాలను కల్పించే మార్గాలను ఏర్పాటు చేసి వారిని పేదరికం నుండి బయటకు తీసుకురావడానికి కృషి చేస్తాయిని, పి 4 కేవలం దాతృత్వానికి పరిమితం కాకుండా, దీర్ఘకాలిక సాధికారత మరియు భాగస్వామ్య సంపన్నత అనే లక్ష్యాలను నెరవేర్చే విధంగా ప్రోత్సహించడం జరుగుతుందని, ఈ కార్యక్రమంలో ప్రభుత్వం సమన్వయకర్తగా వ్యవహరించి, సమాజంలోని కుటుంబాలు ఒకరికొకరు సహాయం చేసుకునే విధంగా ఒక స్వయం-నిర్వహణ సామర్థ్యం కలిగిన వ్యవస్థను నిర్మించడానికి సహకరిస్తుందని, ప్రజల అవసరాలను తీర్చడం, భాగస్వామ్యాలను బలోపేతం చేయడం మరియు స్పష్టమైన ఫలితాలను సాధించడం లక్ష్యంగా చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. శాసనమండిలి సభ్యులు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీ మాట్లాడుతూ పేదరిక రహిత సమాజం సాధించడానికి ఎన్టీఆర్ పెన్షన్ భరోసా, దీపం, ఎన్టీఆర్ వైద్య సేవ లాంటి ప్రభుత్వ పథకాలతో పాటు కుటుంబాలను పేదరిక్కాన్ని అధిగమించడానికి పి 4 కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని, ఆరోగ్య, సంపన్న, సంతోష ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడానికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి వీరు, కార్పొరేషన్ అదనపు కమిషనర్ సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్, సెక్రెటరీ శ్రీకాంత్, టిపిర్వో శైలజ, కూటమి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# తాళ్లరేవులో భగత్‌సింగ్ వర్ధంతి

**- ప్రజా సంఘాల భవనంలో నిర్వహించిన నాయకులు**



**తాళ్ళరేవు, విశ్వం వాయిస్ న్యూస్:** కాకినాడ జిల్లా తాళ్ళరేవు మండల పరిధిలోని తాళ్ళరేవు ప్రజా సంఘాల భవనంలో స్వాతంత్ర సమరయోధులు సర్దార్ భగత్ సింగ్ వర్ధంతి కార్యక్రమం ప్రజా సంఘాల నాయకుల ఆధ్వర్యంలో తాళ్లరేవులో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు మాట్లాడుతూ దేశం కోసం సర్దార్ భగత్ సింగ్23 ఏళ్ల వయసులో ప్రాణాన్ని తృణప్రాయంగా అర్పించి స్వాతంత్ర్య సమరయోధుడిగా నిలిచారని, ఈనాటి యువతకు స్ఫూర్తిగా ఉన్నారని సర్దార్ భగత్ సింగ్ గురించి ప్రజాసంఘాల నాయకులు మాట్లాడారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమలో సిపిఎం నాయకులు టేకుమూడి ఈశ్వరరావు, కమిడి ఈశ్వరి భాయి ఇతర ప్రజాసంఘాల నాయకులు రాజకీయ పార్టీల నాయకులు ఉన్నారు.

## కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయ వ్యాధి నివారణా దినోత్సవం



**కాకినాడ, విశ్వం వాయిస్ న్యూస్:** స్థానిక భానుగుడిలో ఉన్న జనతా ఆసుపత్రిలో కాకినాడ ఐడిఎ ఆధ్వర్యాన ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సంధర్భంగా ప్రముఖ శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డా ఘంటా ప్రవీణ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సంధర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డా అడ్డాల మాట్లాడుతూ"డా. రాబర్ట్ కోచ్ క్షయ వ్యాధికారక సూక్ష్మక్రిములను మొదటిసారిగా మార్చి 24, 1882 న గుర్తించారనిఇందుకుగాను 1905 లో వైద్య శాస్త్రంలో ఆయనకి నోబెల్ బహుమతి ప్రదానం చేయబడిందని ఈ సందర్భంగా ప్రతి సంవత్సరం మార్చి 24 న ప్రపంచ క్షయవ్యాధి నివారణ దినోత్సవం నిర్వహించబడుతుందని ఈ సంవత్సరం థీమ్ "అవును! మనం టిబి ని అంతం చేయగలం: కట్టుబడి, పెట్టుబడి పెట్టండి, అందించండి "అని తెలిపారు. ప్రజలందరూ ధూమపాన నిషేధానికి పాటుపడాలని కోరారు. శ్వాసకోశ వ్యాధుల వైద్య నిపుణులు డా ఘంటా ప్రవీణ్ నాధ్ మాట్లాడుతూ" ప్రపంచంలోనే అత్యంత ప్రాణాంతక అంటు వ్యాధి అయిన క్షయవ్యాధిని అంతం చేయవలసిన ఆవశ్యకతను పెంపొందించడానికి ప్రతి సంవత్సరం మార్చి 24న ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవంగా పాటిస్తారని, క్షయ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిని నాశనం చేస్తూ, తీవ్రమైన ఆరోగ్య, సామాజిక మరియు ఆర్థిక పరిణామాలను కలిగిస్తోందని క్షయవ్యాధి వ్యాప్తి చెందకుండా నిరోధించడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు చేతులను శుభ్రంగా, తరచుగా కడగాలి. దగ్గినప్పుడు నోటిని రుమాలతో కప్పడం, వ్యాధి ఉన్న వ్యక్తులతో సన్నిహిత సంబంధాలకు దూరంగా ఉండటం, వ్యాధికి వైద్యుడు సూచించిన మందులన్నింటినీ సరిగ్గా తీసుకోవడం, వ్యక్తిగత రక్షణ పరికరాలను ఉపయోగించడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ప్రపంచ ఆరోగ్యానికి ముప్పు కలిగిస్తూ, మరే ఇతర అంటు వ్యాధి కంటే ఎక్కువ మందిని చంపే గాలి ద్వారా వ్యాపించే మహమ్మారి అయిన టిబిని అంతం చేసే ప్రయత్నంలో మన మందరము కలిసి కట్టుబడి ఉండాలని, టిబి ని అంతం చేయడం ద్వారా మనం కలిసి చరిత్ర సృష్టించవచ్చని అన్నారు. ఈ వైద్య శిబిరం లో కాకినాడ ఐడిఎ సభ్యులు డా.వివి.రావు డా సిరాజ్ డా శ్రీవల్లి ప్రజలు పాల్గొన్నారు.

# క్షయ వ్యాధి నిర్మూలనలో మమేకం కావాలి



**శంఖవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్షయ వ్యాధి నిర్మూలన అవగాహనా ప్రచారంలో ఆస్పత్రి సిబ్బంది మమేకం కావాలని డాక్టర్ శెట్టిబత్తుల శ్రీరామ్ రాజీవ్ కుమార్ పిలుపును ఇచ్చారు. ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా జాతీయ క్షయ వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం శంఖవరం మండలం సీతయ్యమ్మ పేటలోని రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రిఫరల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలు, ఆర్.ఆర్.ఆస్పత్రి ప్రాంగణను, అలాగే శంఖవరం ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోనూ సోమవారం అవగాహనా ప్రచార కార్యక్రమాలను వేర్వేరుగా నిర్వహించారు. శంఖవరం ఆస్పత్రిలో రాజీవ్ కుమార్ నేతృత్వంలో ఆస్పత్రిలో "టీబీ హటావో - దేశ్ బచావో" అంటూ ప్రపంచ క్షయ నివారణ దినోత్సవం ర్యాలీని నిర్వహించారు. ర్యాలీలో భాగంగా క్షయ (టీబీ) వ్యాధి లక్షణాలపై తన సిబ్బందికి డాక్టర్ శ్రీరామ్ రాజీవ్ కుమార్ అవగాహన కల్పించారు. వ్యాధి నివారణలో ప్రతి ఒక్క ఆరోగ్య సిబ్బంది మమేకం అవ్వాలని ప్రతిజ్ఞ చేయించారు. క్షయ వ్యాధికి మంచి మందులు ఉన్నాయని, ఈ వ్యాధిని నిర్మూలించ గలమని చెప్పారు. టీబిపై ప్రజల్లో అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి సూచించారు. రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ ప్రాంగణంలో విద్యార్థులతో మానవహారాన్ని, క్షయ వ్యాధి నిర్మూలన నినాదాలతో రాలీని నిర్వహించారు. ట్రస్ట్ ఛైర్మన్ నికోడమస్ స్లెస్సర్ బాబు మాట్లాడుతూ క్షయ వ్యాధి నిర్మూలనలో ప్రతి ఒక్కరు సహకరించాలని, ఈ వ్యాధిని దేశం నుంచి పూర్తిగా పారదోలాలని పిలుపును ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లో శంఖవరం ప్రభుత్వ ఆస్పత్రి నుంచి దంత వైద్యులు రవిశంకర్, సి.హెచ్.ఓ. మేరీ మణి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ బి.ఎర్రబ్బాయి, టీబీ సూపర్వైజర్ రఘురాం, హెచ్.విలు వెంకటలక్ష్మి, సూర్యనారాయణ, ల్యాబ్ ఇంచార్జ్ రాజశేఖర్, ఏఎన్ఎంలు, ఎమ్మెల్ హెచ్పిలూ ఆశా కార్యకర్తలు, రూరల్ ఇండియా సెల్ఫ్ డెవలప్మెంట్ ట్రస్ట్ నుంచి మెడికల్ సూపర్డెంట్ ఆర్. ప్రవీణ్, హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్ ప్రసాద్ కుమార్, కోఆర్డినేటర్, టీ.బి. సబ్ యూనిట్ ఆఫీసర్ జి.మధు, సీనియర్ ఆఫీసర్ ఎస్.టి.ఎస్. కసిరెడ్డి తాతారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కూనవరం గ్రామంలో అంగన్వాడీ కేంద్రం ఆకస్మిక తనికీ

**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరి జిల్లా సీతాన గరం మండలం కూనవరం గ్రామంలో రాజానగరం నియోజక వర్గం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ పల్లెబాట కార్యక్రమంలో భాగంగా ఆ ప్రాంతంలోని అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసారు. అంగన్వాడీ కేంద్రంలో పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారం, ఇతర సదుపాయాల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.

పిల్లలకు నాణ్యమైన భోజనాన్ని రాజీ పడకుండా అందించాలని సూచించారు. కొంతసేపు పిల్లలతో ఎమ్మెల్యే బత్తుల గడిపారు.



## అనాధ వృద్ధ ఆశ్రమాలకు భోజనాలు వితరణ

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో డాక్టర్ మూర్తి మంగన్న సర్జికల్ అండ్ మెటర్నటీ నర్సింగ్ హెూమ్ (తాళ్లపూడి)వారి ఆర్థిక సహాయంతో 120 మంది పేదవారికి భోజనాలు సమర్పించారు.

కొవ్వూరు గోష్పద క్షేత్రం వద్ద ఆశ్రమానికి, రాజమండ్రి బొమ్మూరు ప్రాంతంలో ఉన్న రూతు వృద్ధుల ఆశ్రమానికి,గుడ్ కేర్ వృద్ధుల ఆశ్రమానికి,లెపర్స్ కాలనీ కుష్టి రోగుల ఆశ్రమానికి, పుష్కర్ గాట్ దగ్గర ఉన్న పేదవారికి భోజనాలు అందించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాటి నాగరాజు,కిషోర్, ప్రకాష్,ప్రభాస్ లు పాల్గొన్నారు



# ప్రజలకోసం పల్లెబాట పట్టిన ఎమ్మెల్యే బలరామకృష్ణ

**కూనవరం గ్రామంలో ఇంటింటా పర్యటన అడుగడుగునా బ్రహ్మరథం పట్టిన ప్రజలు**





**సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్:** సమస్యల పరిష్కారమే లక్ష్యంగా రాజానగరం నియోజకవర్గం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ అడుగులు వేస్తున్నారు. సీతానగరం మండలం కూనవరం గ్రామంలో చేపట్టిన పల్లెబాట కార్యక్రమంతో జనంతో మమేకమయ్యారు. కూనవరం గ్రామంలో పల్లెబాట కార్యక్రమానికి అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ కూటమి నేతలతో కలిసి ప్రతి ఇంటికి వెళ్లి వారి సమస్యలు తెలుసుకుంటూ పాదయాత్రగా సాగారు. గ్రామంలో ఉన్న డా.బి. ఆర్. అంబేద్కర్ విగ్రహానికి, బాబు జగజ్జీవన్ రామ్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.. అలాగే గ్రామంలో జనవాణిని నిర్వహించి అక్కడికక్కడే అర్జీలను స్వీకరించి, ఆయా సమస్యల పరిష్కారానికి అధికారులతో చర్చించారు. కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించదగిన సమస్యలను పరిష్కరించారు.

కొన్ని సమస్యలను పరిష్కరించడానికి చర్యలు చేపట్టారు. పెద్ద సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ హామీ ఇచ్చారు. అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురికి నేనున్నాను అంటూ భరోసా కల్పించి ఆర్థిక సహకారం అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బలరామకృష్ణ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తాను ఎమ్మెల్యేగా గత పాలకుల మాదిరిగా కాకుండా అవినీతికి తావులేని పాలనను అందిస్తున్నట్లు తెలిపారు. గడచినా పది నెలల్లో అభివృద్ధి అనేక అభివృద్ధి పనులను నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, తదితర అన్ని రంగాల్లోనూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చానన్నారు. ఐటిఐ కళాశాల, అలాగే డిగ్రీ కళాశాలలు, రహదారుల నిర్మాణం, ఇలా అనేక సౌకర్యాల కల్పనకు అడుగులు వేయడం జరిగిందన్నారు. రైతాంగానికి ఇబ్బందులు లేకుండా సాగునీరు అందించడానికి ఎత్తిపోతల పథకాల ప్రక్షాళనకు చర్యలు చేపట్టామన్నారు.

అలాగే త్రాగునీటికి ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో రక్షిత మంచినీటిని అందించే విధంగా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. తమ హయాంలో ఈ ఐదేళ్లలో చేసే అభివృద్ధి 30 ఏళ్లు గుర్తుండిపోయేలా నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే టాప్ లో నిలబెడతామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన, తెలుగుదేశం, బిజెపి పార్టీల నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీస్తును దుర్భాషలాడుతున్న రాధామనోహర్ దాస్ పై చర్య తీసుకోవాలి

**- లేకుంటే నిరసన ప్రదర్శనలు చేపడతాం**

**- కలెక్టర్, జిల్లా ఎస్పీకి క్రైస్తవ మత పెద్దలు ప్రతాప్ సిన్హా, జుహని హలోనెన్, టాటా విక్టర్, మోజెస్ బాబు ఫిర్యాదు**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** క్రైస్తవులు దేవునిగా ఆరాధించే యేసుక్రీస్తును అసభ్య పదజాలంతో దూషిస్తూ క్రైస్తవుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్న రాధామనోహర్ దాస్ అనే వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని క్రైస్తవ మత పెద్దలు డిమాండ్ చేశారు.గత రెండు సంవత్సరాలుగా ఈవ్యక్తి ఆంధ్రప్రదేశ్ అంతటా సంచారం చేస్తూ క్రైస్తవ మత విశ్వాసాలను కించపరుస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నాడని వారు ఆవేదన వ్యక్తంచేశారు.ఇటీవల రాధామనోహర్ దాస్ ధవళేశ్వరంలో కూడా నడిరోడ్డు మీద నిలబడి యేసుక్రీస్తు, సిలువ గురించి దుర్భాషలాడాడని తక్షణం అతడిపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ మేరకు ఎ.పి.పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు బిషప్ డాక్టర్ ప్రతాప్ సిన్హా,ఆల్ ఇండియా క్రిష్టయన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు రెవ.డాక్టర్ జుహాని హలోనెన్, జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మోజెస్ బాబు,రెవ. టాటా విక్టర్ సోమవారం జిల్లా ఎస్పీకి, కలెక్టర్ కు వినతిపత్రం సమర్పించారు.రాధా మనోహర్ దాస్ పై చట్టపరమైన కేసు నమోదు చేసి విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుని క్రైస్తవులకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా బిషప్ ప్రతాప్ సిన్హా మీడియాతో మాట్లాడుతూ రాధామనోహర్ దాస్ వ్యాఖ్యలు క్రైస్తవ సమాజాన్ని మానసిక క్షోభకు గురి చేస్తున్నాయని దీనికి నిరసనగా ఈరోజు భారీ నిరసన ప్రదర్శన నిర్వహించాలని నిర్ణయించామని అయితే ఎస్పీ, కలెక్టర్ సలహామేరకు విరమించామని చెప్పారు. మేము తో విద్వేషాలు రెచ్చగొడుతూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తున్న రాధామనోహర్ దాస్ ను తక్షణం అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.లేదంటే క్రైస్తవులు నిరసన ప్రదర్శనలు చేపడతారని ప్రతాప్ సిన్హా స్పష్టం చేశారు.ఆల్ ఇండియా క్రిష్టయన్ కౌన్సిల్ రాష్ట్ర అధ్యక్షుడు రెవ. జుహని హలోనెన్ మాట్లాడుతూ రాధామనోహర్ దాస్ దూషణలపై ఇంతవరకు సంయమనం పాటించామని ఇంకా అతడిని ఉపేక్షించేది లేదని,తక్షణ చర్యలు తీసుకోవాలని ఎస్పీ, కలెక్టర్ కు విజ్ఞప్తి చేశామని చెప్పారు.

జిల్లా అధ్యక్షుడు మోజెస్ బాబు మాట్లాడుతూ రాధామనోహర్ దాస్ ధవళేశ్వరంలో క్రైస్తవ సమాజానికి వ్యతిరేకంగా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారని అతడిపై చర్యలు తీసుకోవాలని కోరినట్లు చెప్పారు.పాస్టర్ ఫెలోషిప్ జిల్లా అధ్యక్షుడు రెవ.టాటా విక్టర్ మాట్లాడుతూ యేసుక్రీస్తు, సిలువ, చర్చిలపైనా దుర్భాషలాడిన రాధామనోహర్ దాస్ ఇకపై ఈ ప్రాంతంలో కనబడకుండా చర్యలు తీసుకుంటామని ఎస్పీ, కలెక్టర్ హామీ ఇచ్చారని తెలిపారు.క్రైసవుల మత విశ్వాసాలను దెబ్బతీసే విధంగా ప్రవర్తిస్తున్న రాధామనోహర్ దాస్ పై ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని ఆయన కోరారు.కార్యక్రమంలో రెవ.ఎః. విజయసారథి, టి.ఆర్.వి.కుమార్,ె ంవ.టి.సుకుమార్, రెవ.జాన్ ప్రసాద్,ెంవ, డాక్టర్ ఎనోస్, రెవ.జె.రక్షణ,జాన్ ఇస్రాయిల్,ెంవ విక్టర్ ఇమ్మాన్యుల్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎమ్మెల్యే బత్తుల బలరామ కృష్ణ ఆధ్వర్యంలో మిర్తిపాడులో నేడు రీ సర్వే గ్రామసభ

సీతానగరం విశ్వం వాయిస్ న్యూస్: తూర్పుగోదావరి జిల్లా సీతానగరం మండలం మిర్తి పాడు గ్రామ సచివాలయంలో నేడు ఉదయం 10 గంటలకు రీ సర్వే గ్రామసభ జరుగును.ఈ గ్రామ సభలో రాజానగరం నియోజకవర్గం శాసన సభ్యులు బత్తుల బలరామ కృష్ణ మరియు అధికారులు పాల్గొంటారు. గ్రౌండ్ ట్రూలింగ్ నందు రైతులకు నికరంగా వచ్చిన భూమి వివరములు 9(2) నోట్ ద్వారా మిర్తిపాడు రైతులకు అందజేయబడును.కావున మిర్తిపాడు గ్రామంలో వ్యవసాయ భూములు గల రైతులందరు ఈ గ్రామసభకు హాజరు కాగలరు.

## ప్రాథమిక చికిత్స,వేసవికాలంలో వచ్చే రుగ్మతలపై అవగాహన

**- పీఎంపీలకు నూతన వైద్య విధానాలపై అవగాహన సదస్సు**



**రామచంద్రపురం, విశ్వం వాయిస్ న్యూస్:**
కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్(ది పీఎంపీ అసోసియేషన్) రామచంద్రపురం, కే గంగవరం మండలాల ఆధ్వర్యంలో ఆదివారం రామచంద్రపురం రిలయన్స్ ట్రెండ్స్ పైన కళ్యాణమండపంలో రామచంద్రపురం మండల అధ్యక్షులు కొప్పిశెట్టి వెంకటేశ్వర్లు అధ్యక్షతన వైద్య విజ్ఞాన అవగాహన సదస్సు జరిగినది.ఈ సదస్సు లో ముఖ్య అతిధులుగా కాకినాడ కు చెందిన న్యూరోస్టార్ మల్టీ స్పెషాలిటీ శస్త్రచికిత్స నిపుణులు డాక్టర్ ఎమ్ శివ సాయికుమార్,వైద్యనిపుణులు డాక్టర్ విజయ్ బాబు, దంత వైద్యనిపుణులు డాక్టర్ జీవీఎస్బీఆర్ శాస్త్రులు హాజరై మాట్లాడుతూ పీఎంపీలు ఎప్పటికప్పుడు అధునాతన వైద్య విధానాలపై అవగాహన కల్గి ఉండాలని, అత్యవసర సమయంలో పీఎంపీలు చేయు ప్రాథమిక చికిత్సల గురించి,ప్రస్తుత వేసవికాలంలో వచ్చే రుగ్మతలను తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు కోన సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి సూరంపూడి వీరభద్రరావు,జిల్లా కోశాధికారి,రామచంద్రపురం కార్యదర్శి మట్టా వీరబాబు,కే గంగవరం మండల అధ్యక్షులు మేడిశెట్టి రామకృష్ణ,కార్యదర్శి పున్నం రాము, రామచంద్రపురం, కే గంగవరం మండలాల కోశాధికారులు గుబ్బల సత్యనారాయణ,సూదికొండ సుబ్రహ్మణ్యం రెండు మండలాల పిఎంపి సభ్యులు పాల్గొన్నారు.

అనంతరం వైద్య నిపుణులను సభ్యులు ఘనంగా సత్కరించారు.

## రాష్ట్రస్థాయి పుష్కర ఆత్మీయ సమ్మేళనం జయప్రదం చేయండి : మర్ల

**- బ్రాహ్మణ వివాహ పరిచయ వేదిక**





**కోరుకొండ విశ్వం వాయిస్ న్యూస్:**
రాజమహేంద్రవరంలో రానున్న పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సమైక్య ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగిందని రాష్ట్రస్థాయి బ్రాహ్మణులందరూ విచ్చేసి ఈ సమావేశాన్ని జయప్రదం చేయాలని తూర్పు గోదావరి జిల్లా బ్రాహ్మణ సమితి అధ్యక్షులు మర్ల సీతారామశాస్త్రి (రాజా) పిలుపునిచ్చారు. మంగళ వారం రాజమహేంద్రవరం పేపర్ మిల్లు రోడ్ లో ఉన్న దువ్వూరి కృష్ణారావు ట్రస్ట్ భవనంలో రాష్ట్ర స్థాయి బ్రాహ్మణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆత్మీయ సమావేశంలో రానున్న పుష్కరాల్లో బ్రాహ్మణ సమైక్య ఆధ్వర్యంలో చేపట్టవలసిన కార్యక్రమాలపై అందరి అభిప్రాయాలు పరిగణలోనికి తీసుకుంటా మన్నారు. అదేవిధంగా ప్రభుత్వం పౌరోహిత్యాన్ని బ్రాహ్మణ కులవృత్తిగా పరిగణించాలని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడానికి తగిన కార్యాచరణ చేపడుతున్నామన్నారు. అనంతరం బ్రాహ్మణ సమైక్య ఆధ్వ ర్యంలో వివాహ పరిచయ వేదిక నిర్వహించడం జరుగుతుందని, వివాహం కాని వారు ఈ కార్యక్రమాన్నిసద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్య క్రమాన్ని ప్రభుత్వ దృష్టి తీసుకు వెళ్ళడానికి ఎన్డీఏ జిల్లా నాయకులకు, రాజమహేంద్రవరం అర్బన్, రూరల్ నాయకులను ఆహ్వానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సమైక్య జిల్లా అధ్యక్షులు మర్ల సీతారామశాస్త్రి (రాజా) బ్రా హ్మణ నాయకులు దీక్షితుల శ్రీరామ్, మర్ల సుబ్రహ్మణ్యం కౌండిన్య, చైనీ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంత్ రాజా (శశి) పుట్టినరోజు వేడుకలు

**ముఖ్య అతిథిగా హాజరైన బర్రే కొండబాబు**
**జీవకారుణ్య సంఘం వృద్ధులకు చీరలు,లుంగీలు టవల్స్ భోజనం పంపిణీ**
**ప్రియదర్శిని చెవిటి మూగ విద్యార్థులకు భోజనాలు**

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
గౌతమీ జీవకారుణ్య సంఘం వృద్ధులు, ప్రియదర్శిని మూగ చెవిటి విద్యార్థుల సమక్షంలో సోమవారం శ్రీకాంత్ రాజా (శశి) పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.శశి తల్లి ప్రభావతి,అతని స్నేహితులు హాజరైన పుట్టినరోజు వేడుకల్లో ముఖ్య అతిథిగా రాజమండ్రి నగరపాలక సంస్థ స్టాండింగ్ కమిటీ మాజీ చైర్మన్ బర్రే కొండబాబు పాల్గొన్నారు. సేవా కార్యక్రమాల్లో భాగంగా జీవకారుణ్య సంఘం వృద్ధులకు చీరలు లుంగీలు టవల్స్ పంపిణీ చేసి భోజనం ఏర్పాటు చేశారు.ప్రియదర్శిని విద్యార్థులకు భోజనాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బర్రే కొండబాబు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం శశి తన పుట్టిన రోజునాడు ఆడంబరాలకు వెళ్ళకుండా వృద్ధులు, మూగ చెవిటి విద్యార్థులకు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని కొనియాడారు. పేదలకు సేవ చేయాలనే ఆలోచన చిన్న వయసు నుంచి కలగడం గొప్పవిషయమని అభి నందించారు.శ్రీకాంత్ రాజా మరింత అభివృద్ధి చెంది,పేదలకు, వృద్ధులకు సహాయపడాలని కొండబాబు ఆకాంక్షించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ పి.ఎ. శ్రావణ్,దార్ల ప్రసాద్,శశి స్నేహితులు తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ఎస్సీ వర్గీకరణ బిల్లునురాష్ట్ర ప్రభుత్వం వెనక్కితీసుకోవాలి

**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:**
రాజ్యాంగ విరుద్ధం రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బహుజన సమాజ్ పార్టీ ( బీఎస్పీ) ఆధ్వర్యంలో సోమవారం బొమ్మూరు కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన ప్రదర్శన, ధర్నా నిర్వహించారు.బీఎస్పీ తూర్పుగోదావరిజిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్ ఆధ్వర్యంలో ఈ నిరసన జరిగింది.వర్గీకరణ బిల్లు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని,దేశమంతా కుల గణన జరపాలని,ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్లు పెంచాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బ్యాక్ లాగ్ పోస్టులు వెంటనే భర్తీ చేయాలని వారంతా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్ మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకు కుల వివక్షను ప్రాతిపదికగా తీసుకోవాలి తప్ప ఆర్థిక అంశాలను కాదని అన్నారు.ఎస్సీ కులాల్లో అంతరాలకు స్వాతంత్ర్యం అనంతరం పరిపాలించిన ప్రభుత్వాలే కారణమని,ఆయా ప్రభుత్వాలు

**కలెక్టరేట్ వద్ద బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు పట్నాల ఆధ్వర్యంలో నిరసన**
**అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దోషులను అరెస్టు చేయాలని డిమాండ్**




రిజర్వేషన్ల కోటా సక్రమంగా పూర్తి చేయలేదని మండిపడ్డారు.ఎస్సీల విద్యాభివృద్ధికి ప్రభుత్వాలు ఎటువంటి చర్యలు చేపట్టక పోవడం కూడా ఎస్సీల్లో అంతరాలు పెరగడానికి కారణమని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వర్గీకరణ ద్వారా ఎస్సీ కులాల్లో వైషమ్యాలు పెంచి తమలో తాము కలహించుకునేలా చేసి శాశ్వతంగా రిజర్వేషన్లు అంతం చేయడమే వర్గీకరణ ఉద్దేశమని బీఎస్పీ భావిస్తోందని పట్నాల విజయకుమార్ అన్నారు. నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.నక్కా వెంకటరత్నంరాజు మాట్లాడుతూసుప్రీం కోర్టు తీర్పును సాకుగా చూపి మోడీ, చంద్రబాబు ఒక కులానికి మద్దతుగా వర్గీకరణ చేయడం సమంజసం కాదన్నారు. 33 శాతం ఉన్న మాదిగల కోసం 68 శాతం ఉన్న మాలలకు నష్టం కలిగించవద్దని కోరారు.ధర్నా కార్యక్రమంలో చిర్రా రాజు,కొండపల్లి సూరిబాబు,అబ్దుల్, నక్కా వెంకటరత్నం రాజు,మీనేద్ర,కె.సత్యానంద్, వి.సుధాకర్,నెల్లి సుబ్బారావు ఐ.ఎల్.టీ డీ.అంబేద్కర్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



## ప్రముఖ ఆయుర్వేద వైద్యులు జమాల్ ఖాన్ స్వదేశ ఆగమనం

**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :** అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలం టిడిపి నాయకులు కలిసి ,నిస్వార్థపరుడు సమాజ సేవకుడు అయినా ఆయుర్వేద వైద్యుడు జెకె టెస్ట్ పౌండర్ అయినా జమాల్ ఖాన్ గారు పవిత్ర ముస్లిం పవిత్ర పర్వం పరమ పవిత్రమైన రంజాన్ ఉపవాసాల నెలలో పవిత్రమైన దేవాలయం మక్కా మదీనా వెళ్లి దర్శించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనకు చింతూరు మండలం నిమ్మలగూడెం గ్రామంలో ఆయుర్వేద ఆసుపత్రి నందు కలిశారు. ఈ కార్యక్రమంలో అరకు పార్లమెంట్ ప్రతినిధి ఎడవల్లి భాస్కరరావు మండల ప్రధాన కార్యదర్శి అప్పారావు చలికాని ఉమామహేశ్వరరావు అలాగే ముస్లిం పెద్దలు ఎస్ డి సుషి షేక్ అహ్మద్ భాషా డాక్టర్ జమాల్ ఖాన్ గారిని దుస్సాలులతో సన్మానించడం జరిగింది అలాగే వారు అక్కడ వారి ప్రయాణం గురించి అడిగి తెలుసుకోవడం వారి అనుభవాలను మాకు తెలియజేయడం జరిగింది ఎడవల్లి భాస్కరరావు మాట్లాడుతు మీరు మీ పవిత్రనెల రంజాన్ పవిత్ర మాసంలో మీ పవిత్ర దేవాలయం సందర్శించి మరల స్వదేశా తిరిగి రావడం మాకు చాలా ఆనందంగా సంతోషంగా ఉందని ఇకముందు మీ సేవలు మరింత అందించాలని ఆ దేవుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని తెలిపారు.

## అతిథి అధ్యాపకుల సమస్యలపై అసెంబ్లీలో గళం విప్పిన ఖానాపూర్ ఎమ్మెల్యే

**- ధన్యవాదాలు తెలిపిన భద్రాద్రి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకులు**




**ఎటపాక / భద్రాచలం , విశ్వం వాయిస్ న్యూస్ :** రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అతిథి అధ్యాపకుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఖానాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జుపటేల్ కు భద్రాచలం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అతిథి అధ్యాపకులు పత్రికాముఖంగా ధన్యవాదాలు తెలియజేశారు. అతిథి అధ్యాపకుల సమస్యల గురించి అసెంబ్లీలో వెడ్మా బొజ్జుపటేల్ మాట్లాడుతూ అతిథి అధ్యాపకులకు 12 నెలలు జీతం , ఆటో రెన్యువల్ అందించి వారికి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. దాంతో ఎమ్మెల్యే వెడ్మా బొజ్జుపటేల్ కు ధన్యవాదాలు తెలిపారు. అతిథి అధ్యాపకుల భాధ్యులు ఎన్ వేణుకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వమని , అతిథి అధ్యాపకుల సమస్యలు పరిష్కరిస్తామని వారు ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలలో పొందుపరిచారని గుర్తు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం అతిథి అధ్యాపకుల న్యాయబద్ధమైన డిమాండ్లు పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అతిథి అధ్యాపకు , అధ్యాపకులు పాల్గొన్నారు.





## ప్రపంచ క్షయ వ్యాధి నివారణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ




**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్:**
అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో,కూనవరం మరియు కూటూ రు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారుల ఆధ్వర్యంలో ప్రపంచ క్షయావ్యాధి నివారణ దినోత్సవ కార్యక్రమం కూనవరం లో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలోని సూపర్వైజర్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్షయ వ్యాధి మైకో బాక్టీరియా ట్యూబర్కులై వలన వస్తుంది, 2 వారాలు నుండి దగ్గు, జ్వరం, బరువు తగ్గుట మొదలగు లక్షనా లు ఉంటాయి. %. దీ% యొక్క వ్యాధి నివారణకు పాటించవలసిన జాగ్రత్తలు చెప్పడం జరిగింది. మరియు క్షయ వ్యాధి నిర్మూలనకు వైద్య సిబ్బంది అందరూ ర్యాలీలో మానవహారాన్ని చేసి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ శ్రీనివాస్ ,హెల్త్ అసిస్టెంట్లు,ఏ.ఎన్.ఎంలు ఆశాలు, గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## మండలంలో 26వ తేదీన 4 పోలవరం నిర్వాసిత గ్రామాల్లో గ్రామ సభలు

**ఐ టి డి ఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ అపూర్వ భరత్ ఐఏఎస్**



**కూనవరం విశ్వం వాయిస్ న్యూస్ :**
అల్లూరి సీతారామరాజు జిల్లా, కూనవరం మండలంలో 26.03.2025 వ రోజున ఉదయం 11 గంటలకు కూనవరం మండలంలోని పోలవరం మొదటి ఫేజ్ 1B లో ముంపు కు గురి అవుతున్న 10 గ్రామాలలో భాగంగా కొండ్రాజు పేట, వాల్ ఫర్డ్ పేట, కూడలి పాడు మరియు పండ్రాజు పేట గ్రామ లలో భూ సేకరణ, ఆర్ & ఆర్ గ్రామ సభలు నిర్వాసితుల యొక్క గ్రామాలలో నిర్వహిస్తున్నట్టు ప్రాజెక్ట్ అధికారి ఐటిడిఏ చింతూరు వారు ఈ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ గ్రామ సభలో ఆర్ & ఆర్ ప్యాకేజీ వివరాలు మరియు భూమికి భూమి , ఆర్ & ఆర్ కాలనీ లకు భూమి వంటి అంశాలపై గ్రామ సభ నిర్వహించడం జరుగుతుంది. అదే విధంగా ఈ గ్రామ సభలో ఆర్ & ఆర్ ప్యాకేజీ కి అర్హుల మరియు అనర్హుల వివరాలు వెల్లడించడం జరుగుతుంది అని చెప్పినారు. సదరు ఆర్ & ఆర్ ప్యాకేజీ సంబంధించి ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో వెంటనే అదే గ్రామ సభలోని స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వారికి అర్జీ సమర్పించవచ్చు. కావున గ్రామస్తులు అందరూ ఈ గ్రామ సభలో పాల్గొని గ్రామ సభలని విజయవంతం చేయవలసిన ప్రాజెక్ట్ అధికారి వారు కోరినారు. తదుపరి వచ్చే వారం మిగతా మండలలో కూడా ముంపుకు గురి అవుతున్న గ్రామాలలో కూడా గ్రామసభలు నిర్వహించే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాము అని పేర్కొన్నారు.

# ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా వాసంశెట్టి గంగాధర్

**- పూర్వవైభవం తెచ్చేందుకు కృషిచేస్తానని వెల్లడి**




**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఐఎన్‌టియుసి) తూర్పు గోదావరి జిల్లా నూతన అధ్యక్షుడిగా ప్రముఖ కార్మిక నాయకుడు, రాజమండ్రి ఆటోవర్కర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు వాసంశెట్టి గంగాధర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఐఎన్‌టియుసి జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ జి.సంజీవరెడ్డి ద్వారా నియామక ఉత్తర్వులు అందుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక కంబాలచెరువు వద్ద నున్న ఆయన కార్యాలయంలో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో వాసంశెట్టి మాట్లాడుతూ ఐఎన్‌టియుసితోనే తన ప్రస్థానం ప్రారంభమైందని, ఆనాడు మాజీ మంత్రి జక్కంపూడి రామ్మోహనరావు సారధ్యంలో మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్‌కుమార్ సలహాల మేరకు కార్మికులకు అండగా నిలబడి వారి హక్కులు పరిరక్షించడానికి ఉద్యమాలు చేసానని తెలిపారు. ప్రస్తుతం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పటికీ సంజీవరెడ్డి స్వయంగా తనను హైదరాబాద్‌కు పిలిపించుకుని తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడిగా పనిచేయాలని సూచిస్తూ ఆర్డర్స్ ఇచ్చారన్నారు. ఐఎన్‌టియుసి అనేది స్వతంత్ర సంస్థ అని 95 సంవత్సరాల వయసులో సైతం సంజీవరెడ్డి ఇంకా కార్మికుల పక్షాన ఐఎన్‌టియుసి ద్వారా పోరాటాలు చేస్తున్నానన్నారు. గతంలో తాను ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా పనిచేసినట్టు గుర్తు చేసారు. దీనికి ఏ పార్టీతోనూ సంబంధం లేదని, కేవలం కార్మికులకు జరుగుతున్న అన్యాయాలపై పోరాటం చేస్తూ వారికి అండగా నిలబడటమే ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఐఎన్‌టియుసికి, కాంగ్రెస్ పార్టీకి చాలా గ్యాప్ ఉందని, దీనిపైనే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే కమిటీ వేసి పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు. కార్మిక సంఘాలను మరింత బలోపేతం చేస్తూ జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆటో, లారీ, మోటారు వర్కర్లకు అండగా నిలబడి ఐఎన్‌టియుసికి పూర్వవైభవం తెస్తామని స్పష్టం చేసారు. తాను మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ ఎంపీ మార్గాని భరత్‌రామ్ నాయకత్వంలోనే పనిచేస్తానని వైఎస్ఆర్‌టియుసి రాష్ట్ర నాయకత్వానికి తెలియచేసానని వివరించారు. ప్రస్తుతం ఆటోడ్రైవర్లు ఎదుర్కొంటున్న ఫిట్‌నెస్ పరీక్షకు ఎదురవుతున్న ఆటంకాలను తొలగించడానికి త్వరలోనే అధికారులను కలిసి విన్నవిస్తామని పేర్కొన్నారు. ఫిట్‌నెస్ పరీక్షను ప్రైవేటు సంస్థకు అప్పగించడం వల్ల ఆటో, లారీ, ఇతర వాహనాల డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం వాహన మిత్ర పథకాన్ని అమలు చేసి ఆటో కార్మికులను ఆదుకోవాలని కోరారు. అసంఘటిత కార్మికులు, సంఘటిత కార్మిక రంగాన్ని ప్రత్యేకించి వస్త్ర, కార్మికులు, హెూటల్ కార్మికుల సంక్షేమానికి పని చేస్తానని అన్నారు. ఐ ఎన్ టి యు సి సీనియర్ నాయకులను కలుపుకుని వెళ్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీల ప్రజా ప్రతినిధుల్ని కలిసి కార్మికుల పక్షాన వారి సమస్యలను వివరించి పరిష్కరించేందుకు చొరవ తీసుకోవడం జరుగుతుందన్నారు. ఐఎన్‌టియుసి ఉభయ రాష్ట్రాల సంయుక్త కార్యదర్శి నారాయణ రావు మాట్లాడుతూ 1995లో ఐఎన్‌టియుసిలోనే చేరిన తాను గతంలో జక్కంపూడి రామ్మోహనరావు, ఉండవల్లి అరుణ్‌కుమార్, వాసంశెట్టి గంగాధరరావు వద్దనే ఓనమాలు నేర్చుకున్నానన్నారు. గత 30 సంవత్సరాలుగా గెయిల్, ఓఎన్‌జిసి, వేదాంతు, కెయిన్ ఎనర్జీ వంటి కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు మెరుగైన వేతన ఒప్పందాలు, ఇతర రాయితీలు ఇప్పించేందుకు యూనియన్ ద్వారా కృషిచేసానన్నారు. వాసంశెట్టి ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా నియమితులవ్వడం శుభ పరిణామమని అన్నారు. మరో కార్మిక నాయకుడు లోడ అప్పారావు మాట్లాడుతూ ఐఎన్‌టియుసి ద్వారా ఐదు అగ్రిమెంట్లు చేసానని, కార్మికులకు మెరుగైన వేతనాలు ఇప్పించేందుకు పనిచేసానని వివరించారు.

వాసంశెట్టి గంగాధర్‌కు ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడిగా అవకాశం రావడం సంతోషంగా ఉందన్నారు. ఇంకా సమావేశంలో కోస్టల్ పేపర్స్, ఓఎన్‌జిసి పెట్రోలియం ఎంప్లాయీస్ యూనియన్, క్వారీ లారీ యూనియన్, రాజమండ్రి ఆటోవర్కర్స్, గోదావరి ట్రాన్స్‌పోర్ట్, నేషనల్ మోటార్ వర్కర్స్ యూనియన్, యునో సాల్ట్ కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. వారు ఐఎన్‌టియుసి నూతన అధ్యక్షుడిగా నియమితుల్కెన గంగాధర్‌కు అభినందనలు తెలిపారు.

# అంబేద్కర్ అవమానపరిచిన దేశద్రోహులను కఠినంగా శిక్షించాలి

**- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడుడాక్టర్ టి.కే విశ్వేశ్వరరెడ్డి**





**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్**
తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దూబచర్ల గ్రామంలో ఉన్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసి అవమానపరిచిన దేశద్రోహులను గుర్తించి పట్టుకుని వారిని కఠినంగా శిక్షించాలని కోరుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కే.విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో ఎస్పీ కార్యాలయం లో జిల్లా ఎస్పీకి సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారతదేశ మహానుభావులను స్మరించుకుంటూ కట్టిన మహానుభావుల విగ్రహాలను కొందరు దుర్మార్గులు, కూలగొట్టడం,నష్టపరచడం, అవమానపరిచేటట్టుగా చేయడం వంటి చర్యలు హేయమైన చర్యలు అని అటువంటి వాటికి పాల్పడ్డ ఏ వ్యక్తినైనా,ఆ వ్యక్తులను గుర్తించిన వెంటనే పట్టుకొని తక్షణం కఠినంగా శిక్షించే చట్ట సవరణలు జరగాలని అప్పుడే మహానుభావుల విగ్రహాలు జోలికి ఎవరు వెళ్లరని అన్నారు.ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు మార్టిన్ లూథర్ మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా నల్లజర్ల మండలం దోబచర్ల గ్రామంలో భారతదేశ రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి జరిగిన అవమానకరమైన ఘటనకు పూనుకున్న వ్యక్తులను గుర్తించి, పట్టుకొని, వెంటనే కఠినంగా శిక్షించాలని కోరారు.ఈ కార్యక్ర మంలో రాజమహేంద్రవరం రూరల్ అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ తడాల కొండ్రాజు, రాజానగరం అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డి నేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ చైర్మన్ సాఖ పుల్లారావు, జిల్లా బీసీ సెల్ చైర్మన్ విచ్చేటి కోటేశ్వరరావు, పిసిసి జాయింట్ సెక్రెటరీ చిన్నం మురళీకృష్ణ, ప్రచార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, నిడదవోలు పట్టణ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మేడవరపు భద్రం దొర, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మోతా శారద, బి. ఏడుకొండలు, ఏళ్ళ వీరభద్రరావు, కాటం రవి, కాటం రామకృష్ణ, ఫ్రాన్సిస్,కే. చంద్రశేఖర్,లీలావతి చౌదరి, తూర్పుగోదావరి జిల్లా అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్లు, వివిధ మండలాల అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, సిటీ ప్రెసిడెంట్లు, వైస్ ప్రెసిడెంట్లు, జిల్లా మహిళా కాంగ్రెస్ జిల్లా నాయకురాలు, మండల నాయకురాలు,వివిధ భాగాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిమితం లేని యువకుడు తిరుపతి టూ భద్రాచలం..!

**- యువకుడ్ని కుటుంబ సభ్యులకు అప్పగించిన ముదిగొండ వినయ్**
**- వినయ్ కు కృతజ్ఞతలు తెలిపిన యువకుని కుటుంబ సభ్యులు**




**ఎటపాక, విశ్వం వాయిస్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తిరుపతికి చెందిన యువకుడు మతిస్థిమితం లేకపోవడంతో తెలంగాణ రాష్ట్రంలోని భద్రాచలంనకు వచ్చి తప్పిపోగా నెల్లిపాకకు చెందిన అందరికీ సుపరిచితుడు, ఎక్కడ ఆపద ఉన్న అక్కడ నేనుంటానంటూ , ఈ సమాజానికి నా వంతు చేయగలిగింది నేను చేస్తానంటూ మంచి స్వభావం కలిగిన సేవాతత్పరుడు ముదిగొండ వినయ్ కుమార్ తనను గుర్తించి గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డి సహకారంతో తిరుమలలోని యువకుని కుటుంబ సభ్యులకు సమాచారం చేరవేసి యువకుడ్ని అప్పగించారు. భద్రాచలం నుండి నెల్లిపాక వైపు మతిస్థిమితం లేక జాతీయ రహదారిపై నడుస్తూ వెళుతున్న ఒక యువకుడ్ని ముదిగొండ వినయ్ కుమార్ పలకరించి వివరాలు అడగ్గా తన పేరు బద్రిముని దిలీప్ కుమార్ అని , తిరుపతి నుండి వచ్చానని , తన ఆరోగ్యం సరిగా లేదని చెప్పడంతో యువకుని వద్ద తన కుటుంబ సభ్యుల ఫోన్ నెంబర్ తీసుకొని వారికి సమాచారం చేరవేశారు. దాంతో ఆ యువకుడు సోదరుడు మునికుమార్ సోమవారం తిరుపతి నుండి భద్రాచలానికి రాగా అప్పటికే ఎంపీటీసీ గొంగడి వెంకట్రామిరెడ్డికి చెందిన సిటీ స్టైల్ జిమ్ములో ఉన్న యువకుడు దిలీప్ కుమార్ ను తన సోదరుడు ముని కుమార్ కు అప్పగించారు. దాంతో మతిస్థిమితం లేక తప్పిపోయిన దిలీప్ ఆచూకీ దొరకడంతో కుటుంబ సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. అలాగే సేవకుడు ముదిగొండ వినయ్ కి , సిటీ స్టైల్ జిమ్ నిర్వాహకులు , గుండాల ఎంపిటిసి గొంగడి వెంకట్రామిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసి దిలీప్ ను తమ వెంట తీసుకువెళ్లారు. దాంతో మండల ప్రజానీకం వినయ్ ను అభినందిస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేసిన వారిని కఠినంగా శిక్షించండి

**- బీజేపీ ఎస్సీ మోర్చ జిల్లా అధ్యక్షుడు దున్న సుమన్ బాబు డిమాండ్**



**రాజమహేంద్రవరం, విశ్వం వాయిస్ న్యూస్:** తూర్పు గోదావరిజిల్లా గోపాల పురం నియోజక వర్గంలోని నల్లజర్ల మండలం దూబచర్ గ్రామంలో గాంధీ కాలని లో అంబేద్కర్ విగ్రహానికి చెప్పుల దండ వేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని తూర్పు గోదావరి బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దున్న సుమన్ బాబు అన్నారు.ఈ సందర్భంగా ఓ ప్రకటనలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి చెప్పులు దండ వేయటం ఏంటి అనేదానిపై పూర్తిగా నిజ నిజాలను బయటపెట్టే విధంగా దర్యాప్తు చేయాలి అని ,దేశంలో బడుగు బలహీన వర్గాలే కాకుండా అన్ని కులాలు కూడా అంబేద్కర్ ని ఆరాధిస్తున్నారు ఇలాంటి సందర్భాల్లో మరి చెప్పులు దండ వేయటం సమాజంలో సిగ్గు చేటు అని ప్రభుత్వాలు ఇలాంటి వారిని కఠినంగా శిక్షించాలని చట్టాలు కూడా విగ్రహాల జోలికి వస్తే చాలా తీవ్ర పరిణామాలు ఉండేలా చట్టాల సవరణలు చేయాలని విగ్రహానికి చెప్పులు దండ వేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని అన్నారు.



## అట్టుడికించిన దిశా పటానీ

వేదిక ఏదైనా కానీ, అందరి దృష్టి తనపైనే ఉండేలా చూసుకుంటుంది. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 ప్రారంభ వేడుక కూడా దీనికి మినహాయింపు కాదు. లాంచింగ్ ఉత్సవంలో తనదైన గ్లామ్ షోతో దిశా అదరగొట్టేసింది. వేదిక వద్ద అద్భుతమైన నృత్యాలతో కవ్వించింది. ఒక రకంగా జిగేల్ రాణి మెరుపులతో అగ్గి రాజేసింది. భారీ ఈవెంట్ లో దిశా గ్లామర్ షో వెబ్ ని వేడెక్కించింది. స్టేడియం ఫ్లడ్ లైట్ల కింద మెరిసే షో-స్టాపింగ్ సిల్వర్ స్కర్ట్ సెట్ లో కనిపించింది. క్రిస్టల్ అలంకరణలు సీక్విన్‌లతో ఎంపిక చేసుకున్న దుస్తులు ఆకట్టుకున్నాయి. డ్యాన్స్ ఫ్లోర్ పై దిశా ప్రతి కదలికలు ఉద్రూతలూగించాయి. ఈ దుస్తులలో మెరిసే రాళ్లతో పొదిగిన నెక్‌లైన్ బ్రాలెట్ సంథింగ్ స్పెషల్ అని చెప్పాలి. దిశా రూపానికి అదనపు హంగును ఇది జోడించింది. హై-వెయిస్టెడ్ మినీ స్కర్ట్ దిశా టోన్డ్ ఫిగర్‌ను హైలైట్ చేసింది. తన అద్భుతమైన ప్రదర్శనతో ఆకట్టుకున్న దిశా పటాని బాలీవుడ్ టాప్ ఫ్యాషన్ ఐకాన్‌లలో ఒకరనడంలో ఎలాంటి సందేహం లేదు. ఐపిఎల్ 2025 ప్రారంభోత్సవంలో ఈ బ్యూటీ హై-ఆక్టేన్ గ్లామర్ ప్రజల దృష్టిని ఆకర్షించింది. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ లో వైరల్ గా మారుతున్నాయి.

## మైండ్ బ్లాక్ చేసిన ప్రగ్య బ్యాక్ లెస్ ఫోజ్



తాజాగా ఈ భామ బ్యాక్ లెస్ ఫోజ్ లో చెలరేగిపోయిన ఫోటోగ్రాఫ్స్ ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ప్రగ్య ఖరీదైన బ్లేజర్ ధరించి, తనదైన స్టైల్ లో వీపందం ప్రదర్శించింది. సౌత్‌లో పాపులరై, బాలీవుడ్ ని ఏలాలని కలలు గంది ప్రగ్య జైశ్వాల్. ఈ బ్యూటీ ఇటీవల కొంతకాలంగా ముంబైలో సెటిలైంది. అక్కడ తన స్నేహితురాళ్లు మంచు లక్ష్మీ ప్రసన్న, రకుల్ ప్రీత్ లతో కలిసి కెరీర్ వేటలో బిజీ బిజీగా ఉంది. ఇదే సమయంలో హైదరాబాద్ కనెక్షన్స్ ని ప్రగ్య విడిచిపెట్టడం లేదు. తెలుగు పరిశ్రమలో అంది వచ్చే ఏ అవకాశాన్ని వదులుకోవడం లేదు. నటిగా తనను తాను నిరూపించుకునేందుకు ఈ భామ ఇప్పటికే చాలా దూరం ప్రయాణించింది. పోరాటం సాగించింది. దశాబ్ధ కాలంగా అనుకున్నది సాధించడమే ధ్యేయంగా ముందుకు సాగుతోంది. టాలీవుడ్ లో తనదైన ముద్ర వేయాలని తపించిన ఈ భామ కొన్ని అరుదైన అవకాశాలను అందుకుంది. ఆరంభం కంచెలో నటనకు ఆస్కారం ఉన్న పాత్రను అందుకుంది. వరుణ్ తేజ్ డెబ్యూ మూవీకి ప్రగ్య ప్రధాన ఆకర్షణగా మారింది. కానీ ఆ తర్వాత దానిని మరో స్థాయికి తీసుకెళ్లాల్సి ఉండగా, అగ్ర హీరోల సినిమాల్లో గ్లామరస్ పాత్రలకు పరిమితమైంది. ఎన్బీకే సరసన అఖండ, డాకు మహారాజ్ లాంటి భారీ చిత్రాలలో నటించిన ప్రగ్య జైశ్వాల్, సల్మాన్ తో కిసీ కా భాయ్... లాంటి పరిధి తక్కువ ఉన్న పాత్రల్లో మెరిసింది.

## మలైకా పూల్ సైడ్ అందం



మలైకా బ్యాక్ లెస్ ఫోజ్ సోషల్ మీడియాల్లో నిరంతరం తన అభిమానులను టీజ్ చేసే 50 ఏళ్ల మలైకా ఇప్పుడు మరో కొత్త ఫోటోషూట్ తో యూత్ హృదయాల్లో గిలిగింతలు పెట్టింది. మలైకా అరోరా తన బోయ్ ఫ్రెండ్ అర్జున్ కపూర్ నుంచి విడిపోయిన సంగతి తెలిసిందే. ఏడాది కాలంగా మీడియా హెడ్ లైన్స్ లో ఇది ప్రధాన అంశం. ప్రస్తుతం రియాలిటీ షోల జడ్జిగా, ఫ్యాషన్ షోలలో ట్రెండ్ సెట్టర్ గా మలైకా హృదయాలను గెలుచుకుంటోంది. పూర్తిగా తన కెరీర్ పైనే దృష్టి సారించింది. సోషల్ మీడియాల్లో నిరంతరం తన అభిమానులను టీజ్ చేసే 50 ఏళ్ల మలైకా ఇప్పుడు మరో కొత్త ఫోటోషూట్ తో యూత్ హృదయాల్లో గిలిగింతలు పెట్టింది. మలైకా పూల్ సైడ్ అందంగా స్మైలిస్తున్న ఈ ఫోటోగ్రాఫ్ వైరల్ గా దూసుకెళుతోంది. స్విమ్ సూట్ లో ఫోటోగ్రాఫ్ కి ఒక అందమైన క్యాప్షన్ ని కూడా జోడించింది మలైకా. 'నాకు నేను బాగా ఇష్టం' అని దీనికి క్యాప్షన్ ఇచ్చింది. "మనం మన భయంకరమైన 40లలోకి, అద్భుతమైన 50లలోకి, సెలి 60లలోకి, సాసీ 70లలోకి ప్రవేశిస్తాము. మనసును మాట్లాడటానికి మరింత స్వేచ్ఛను ఇస్తాము. ఇది చాలా అందంగా ఉంది!" అని నోట్ లో రాసింది మలైకా. దీనిని బట్టి 40లలో మలైకా ఎదుర్కొన్న భయంకరమైన అనుభవాలను ప్రతి ఒక్కరూ సులువుగా గ్రహించగలరు. ప్రేమాయణాలు, పెళ్లి బ్రేకప్ లు వగైరా విషయాలు భయంకరమైనవి అనేది మలైకా ఉద్ధేశం. సీనియర్ బ్యూటీ మలైకా అరోరా షోకి జడ్జిగా ఉండగా ఇటీవల 16 ఏళ్ల పార్టిసిపెంట్ తనను చూస్తూ అనుచిత హావభావాలతో వేడెక్కించిన వీడియో వైరల్ అయింది. అయితే ఈ వీడియోలో టీనేజర్ ని మలైకా చీవాట్లు పెడుతూ కనిపించింది. ఎంఎక్స్ ప్లేయర్ 'హిప్ హాప్ ఇండియా సీజన్ 2' తాజా ఎపిసోడ్‌లో ఈ సంఘటన జరిగింది. టీనేజీ బోయ్ డ్యాన్స్ రియాలిటీ షోలో మలైకా ను చూస్తూ రెచ్చిపోయాడు. డ్యాన్స్ చేస్తూ, కళ్లతోనే మలైకాను కవ్వించాలని చూసాడు. దీనికి మలైకా నుండి గట్టి స్పందన వచ్చింది. అతడి డ్యాన్స్ ప్రదర్శన తర్వాత మలైకా తన అసంతృప్తిని వ్యక్తం చేస్తూ, "దయచేసి మీ అమ్మగారి ఫోన్ నంబర్ నాకు ఇవ్వండి. మీకు 16 సంవత్సరాలు మాత్రమే..

విశ్వం వాయిస్
తెలుగు దినపత్రికలో
వెలువడుతున్న ప్రత్యేక శీర్షికలు...
భక్తి వాయిస్
బిజినెస్ వాయిస్
సినీ వాయిస్
క్రైం వాయిస్
హెల్త్ వాయిస్
కిసాన్ వాయిస్
విద్య వాయిస్
సక్సెస్ వాయిస్
వనిత వాయిస్
కిడ్స్ వాయిస్
తీర్పు వాయిస్

### పుష్ప 3.. అట్లీ కాంబో

## హింట్ ఇచ్చిన మైత్రి నిర్మాత!



ఈ ఈవెంట్‌లో పాల్గొన్న మైత్రి నిర్మాత నవీన్ ఎంతో ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ఈ మధ్యకాలంలో మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్ తెలుగు పరిశ్రమలో ఊపు మీదుంది. ఒకవైపు స్టార్ హీరోలతో పాన్ ఇండియా సినిమాలు నిర్మిస్తూనే, మరోవైపు బాలీవుడ్ రంగంలోకి ప్రవేశించి భారీ ప్రాజెక్ట్స్ చేస్తున్నది. తాజాగా సన్నీ డియోల్ 'జాట్' సినిమాను పీపుల్ మీడియాతో కలిసి నిర్మిస్తున్న మైత్రి, ఈ సినిమాకు సంబంధించి ట్రైలర్ లాంచ్ కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ ఈవెంట్‌లో పాల్గొన్న మైత్రి నిర్మాత నవీన్ ఎంతో ఆసక్తికర విషయాలను వెల్లడించారు. ప్రస్తుతం అందరిలో హాట్ టాపిక్ అయిన పుష్ప 3 గురించి అడిగిన ప్రశ్నకు నవీన్ సూటిగా స్పందించారు. "పుష్ప 3 సినిమా ఉంటుందా?" అనే డౌట్ అభిమానుల్లో పెద్ద ఎత్తున ఉన్న నేపథ్యంలో.. "అవును, పుష్ప 3 సినిమా ఖచ్చితంగా ఉంటుంది. కానీ అది 2027లో ప్రారంభమవుతుంది. అప్పటికి సుకుమార్ రామ్ చరణ్ సినిమా RC17 పూర్తవుతుంది. ఆ తర్వాతే పుష్ప 3 సెట్స్ పైకి వెళ్తుంది," అంటూ క్లారిటీ ఇచ్చారు. అలాగే మరో ఆసక్తికరమైన కాంబినేషన్ అల్లు అర్జున్ – అట్లీ కాంబినేషన్ గురించి కూడా స్పందించారు. ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు ఉన్నాయి. "అట్లీ – బన్నీ సినిమా ఎప్పుడు ఉంటుంది?" అని అడిగిన ఓ మీడియా ప్రతినిధికి నవీన్.. "ఆ ప్రాజెక్ట్‌ను మేము నిర్మించడం లేదు. కానీ త్వరలోనే అది మొదలవుతుంది. ఇప్పుడే అధికారికంగా చెప్పలేను కానీ, హడావుడి

## కన్నప్పపై ట్రోల్ చేస్తే



ఫాంటసీ మైథలాజికల్ జానర్ లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'కన్నప్ప'పై మేకర్స్ పాజిటివ్ వైబ్ క్రియేట్ అయ్యేలా ప్రమోషన్ చేస్తున్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో నటిస్తుండగా, 'మహాభారతం' ఫేమ్ ముకేశ్ కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నారు. మానవుడిగా జన్మించి భగవంతుడిని ప్రసన్నం చేసుకున్న భక్త కన్నప్ప కథ ఆధారంగా ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నారు. అత్యాధునిక టెక్నాలజీతో, హై స్టాండర్డ్ విజువల్స్‌తో తెరకెక్కుతున్న ఈ మూవీపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. ఏప్రిల్ 25న ఈ సినిమా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల కానుంది. ఇక ఈ చిత్రంలో ప్రభాస్ రుద్రుని పాత్రలో మెరవనుండగా, మోహన్‌లాల్, అక్షయ్ కుమార్, శరత్‌కుమార్, కబీర్ బేది లాంటి స్టార్ నటులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మంచు మోహన్‌బాబు ఈ సినిమాకు నిర్మాతగా వ్యవహరించడంతో పాటు ఓ ముఖ్య పాత్రలో కనిపించనున్నారు. ఇక, ఈ భారీ తారాగణంతో పాటు, న్యూజిలాండ్‌లో 9 వేల ఎకరాల ఫాం ల్యాండ్‌ను షూటింగ్ కోసం 6 నెలల పాటు అద్దెకు తీసుకున్నారట. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్‌లు సినిమాపై పాజిటివ్ వైబ్స్‌ను పెంచాయి. ముఖ్యంగా విజువల్ ప్రెజెంటేషన్, సంగీతం, కథపై ఉన్న నమ్మకం సినిమాకు బజ్‌ను పెంచుతోంది. ప్రభాస్ లుక్‌తో పాటు మంచు విష్ణు పోషించిన కన్నప్ప పాత్రకు సంబంధించి వచ్చిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే సినిమా గురించి జరుగుతున్న ప్రచారంలో ట్రోల్స్ కూడా చోటుచేసుకున్నాయి. ఇక ఇటీవల రెడ్ లారీ ఫిల్మ్ ఫెస్టివల్ సందర్భంగా జరిగిన ఓ సమావేశంలో నటుడు రఘుబాబు ట్రోల్స్‌పై ఘాటుగా స్పందించారు. "ఈ సినిమా గురించి ఎవరైనా ట్రోల్స్ చేస్తే శివుడి ఆగ్రహానికి గురవుతారు. శాపం తగులుతుంది. ట్రోల్ చేస్తే ఇక ఫినిష్.. గుర్తుపెట్టుకోండి. 100శాతం కచ్చితంగా చెబుతున్నా. ట్రోల్ చేస్తే ఇక ఫినిష్" అంటూ స్పష్టంగా హెచ్చరించారు. ఈ కామెంట్స్ తో ఆయన బాగా వైరల్ అవుతూ ట్రోలింగ్ చేస్తున్న వారిని ఆలోచనలో పడేసేలా చేశారు. రఘుబాబు కామెంట్స్ తో 'కన్నప్ప' టీమ్ ఆత్మవిశ్వాసం ఎంతగా ఉందో అర్థమవుతోంది. ఇక ఈ ఈవెంట్‌లో మంచు విష్ణు మాట్లాడుతూ, "నేను మాట్లాడే ప్రతి మాటలో నుంచి ఒక మాట మాత్రమే కట్ చేసి ట్రోల్ చేయాలనుకునే వాళ్లున్నారు. కానీ ప్రజలు తెలివిగా ఉన్నారు. వారు అసలు వీడియో చూస్తారు. నిజమెంటో అర్థం చేసుకుంటారు. ఆ తర్వాత ఆ ట్రోల్స్‌ను 'న్యూసెన్స్'గా పరిగణిస్తారు" అంటూ శాంతంగా సమాధానం ఇచ్చారు. సోషల్ మీడియా ట్రోల్స్‌ను పెద్దగా పట్టించుకోనని ఆయన చెప్పుకొచ్చారు. అంతేకాదు. నిజమైన ప్రేక్షకులు మా కష్టాన్ని అర్థం చేసుకుంటారు అంటూ మంచు విష్ణు చెప్పిన వ్యాఖ్యలు సినిమాపై నమ్మకాన్ని పెంచుతున్నాయి. ఇక ప్రభాస్, మోహన్‌లాల్ లాంటి తారలు ఉన్న ఈ సినిమాను, ఇండియన్ మైథాలజికల్ సినిమాల్లో ప్రత్యేక స్థాయికి తీసుకెళ్లే ప్రయత్నంగా ప్రేక్షకులు చూడాలని మంచు విష్ణు కోరారు.



## లెజెండ్ ఆఖరి సినిమా రిలీజ్ డేట్ ఇదే..!

కోలీవుడ్ స్టార్ దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ ప్రస్తుతం సెట్స్ మీద ఉంది. ఈ సినిమాను హెచ్. వినోద్ డైరెక్ట్ చేస్తున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్ లో తెరకెక్కుతున్న ఈ సినిమాలో విజయ్ సరసన పూజా హెగ్డే హీరోయిన్ గా నటించగా ప్రేమలు బ్యూటీ మమితా బైజు కూడా స్పెషల్ రోల్ లో నటిస్తుంది. దళపతి విజయ్ చివరి సినిమా అవ్వడంతో ఫ్యాన్స్ అంతా కూడా ఎంతో ఆసక్తిగా ఉన్నారు. ఇక లేటేస్ట్ గా ఈ సినిమా రిలీజ్ డేట్ ని ఎనౌన్స్ చేశారు మేకర్స్. దళపతి విజయ్ చివరి సినిమా జన నాయగన్ ను 2026 జనవరి 9న రిలీజ్ ఫిక్స్ చేశారు. దీనికి సంబంధించిన అఫీషియల్ అనౌన్స్ మెంట్ వచ్చింది. వచ్చే సంక్రాంతికి విజయ్ సినిమా వస్తుంది. పొంగల్ రేసులో దళపతి మూవీ వచ్చేందుకు సిద్ధమైంది. దళపతి విజయ్ ఎన్నో సినిమాలు సంక్రాంతికి వచ్చి సూపర్ హిట్లు కొట్టాయి. ఐతే కెరీర్ లో చివరి సినిమాను కూడా పొంగల్ కి తీసుకొస్తున్నారు. లెజెండ్ దళపతి చివరి సినిమా కాబట్టి కె.వి.ఎన్ ప్రొడక్షన్ ఈ సినిమాను దళపతి ఫ్యాన్స్ కి ఫుల్ ట్రీట్ ఇచ్చేలా చేస్తున్నారు. సినిమా బడ్జెట్ విషయంలో ఏమాత్రం వెనక్కి తగ్గట్లేదని తెలుస్తుంది. డైరెక్టర్ వినోద్ కూడా విజయ్ ఆఖరి సినిమా కాబట్టి ఈ సినిమా కొన్నేళ్ల పాటు ఫ్యాన్స్ కి గుర్తుండిపోయేలా చేసేందుకు కృషి చేస్తున్నాడు. దళపతి ఫ్యాన్స్ కూడా ఈ సినిమాపై హ్యూజ్ ఎక్స్ పెక్టేషన్స్ తో ఉన్నారు. మరి సినిమా ఏమేరకు ఫ్యాన్స్ కి ట్రీట్ ఇస్తుంది అన్నది చూడాలి.

VISWAM VOICE Telugu Daily: Edited, Printed, Published and Owned by KHANDAVELLI SUNIL KUMAR, H.No:3-168, Pedda Brahmamgariveedi, Rayavaram, Rayavaram (M), East Godavari District, Andhra Pradesh. Pin:533346. Ph:092460 33999, 9238823333, 8099966647, Printed at Kumar Publication, H.No.9-125, Indiramma Colony, Rayavaram, Rayavaram(M), East Godavari District, Andhra Pradesh. Pin:533346, Editor: KHANDAVELLI SUNIL KUMAR. RNI No: APTEL 2017/73603, viswamvoice@gmail.com